# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




వీళ్ళు మామూలోలు కాదు.. ఇన్స్పెక్టర్‌కే టోకరా ఇచ్చిన సైబర్ నేరగాళ్లు..!


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 22 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 325/ పేజీలు : 8 / వెల : రూ.5/-


# ఉత్తరాంధ్రలో వర్షాలు..!

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు**


**భారీవర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వెల్లడి**

**కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలి**

**భారీవర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరేలా చూడాలి : సీఎం చంద్రబాబు**



**అమరావతి:** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భారీవర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీవర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.



# వాయుగుండం ఉగ్రరూపం..!

**బాబోయ్.! ఏపీలో వచ్చే 3 రోజులు వర్షాలే వర్షాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. బలపడి వాయుగుండంగా ఏర్పడి.. ఇది మరికొద్దిగంటల్లో తీవ్ర వాయుగుండంగా మారి.. ఆ తర్వాత బలహీనపడుతుంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. ఏయే ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయంటే...

పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆంధ్రప్రదేశ్ తీరంలో ఏర్పడిన వాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో తూర్పు ఈశాన్యంగా కదిలి.. ఈరోజు అనగా డిసెంబర్ 21న ఉదయం 8.30 గంటలకు, 14.0 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 84.5 డిగ్రీల తూర్పు రేఖాంశం చెన్నైకి (తమిళనాడు) తూర్పు-ఈశాన్య 480 కి.మీ.. దూరంలో, విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్) దక్షిణ-ఆగ్నేయంగా 430 కి.మీ. దూరంలో, గోపాల్‌పూర్(ఒడిశా)కి దక్షిణ దిశలో 590 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉన్నది. ఈ వాయుగుండం నెమ్మదిగా తూర్పు-ఈశాన్య దిశగా కదులుతూ, దాని తీవ్రతను తదుపరి 12 గంటల పాటు కొనసాగించి, ఆ తర్వాత సముద్రంలో క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య మంచి సంబంధాలుండాలి

**సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర.. సన్మానించిన హైకోర్టు న్యాయవాదుల సంఘం**



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రను ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.

..2వ పేజీలో



## గంటలో తిరుమల వెంకన్న దర్శనం..!

**ఎలా సాధ్యం కాబోతుందంటే..?**

తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం. తిరుమలకు మరింత ఆధ్యాత్మిక శోభ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది టీటీడీ. చారిత్రాత్మక నేపథ్యం, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా టీటీడీ పాలక మండలి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అలాగే, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న ఉద్దేశంతోనే మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామంటోంది టీటీడీ. ఈ క్రమంలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా భక్తులకు శీఘ్ర దర్శనం కల్పించేందుకు ప్లాన్ చేస్తోంది.

తిరుమల వెంకన్న దర్శనం మరింత సులభతరం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ముమ్మర కసరత్తు చేస్తోంది. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహకారంతో భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించాలన్న ఆలోచన చేస్తోంది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్స్‌పర్ట్స్ అయిన విదేశీ ప్రతినిధులతో టీటీడీ సంప్రదింపులు జరుపుతోంది. ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టబోతోంది. ఏడుకొండలవాడి దర్శనం కోసం కొండెక్కి తిరుమలకు చేరుకునే భక్తులకు శ్రీవారి దర్శనం మరింత సులభంగా జరిగేలా టీటీడీ ప్రయత్నిస్తోంది. గంటల తరబడి క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి ఉండకుండా శీఘ్ర దర్శనం కల్పించే ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు టీటీడీ పాలకమండలి అడుగులు వేస్తోంది. తొలి సమావేశంలోనే బిఆర్ నాయుడు చైర్మన్ గా టీటీడీ ధర్మకర్తల మండలి ప్రయత్నాలు ప్రారంభించింది. సగటున రోజూ దాదాపు 70 వేల మంది భక్తులు తిరుమలేశుడిని దర్శించు కుంటుండగా వెంకన్న దర్శనం కోసం తిరుమల కొండపై భక్తులు ఇప్పటికీ అష్టకష్టాలే పడుతున్నారు. క్షణం పాటు శ్రీవారి దర్శనం దక్కితే చాలని భావించే భక్తులు స్వామివారిని దర్శించుకున్న తర్వాత ఆ కష్టాలను

..2వ పేజీలో

# ప్రాణాలు పోతున్నా.. ఊరుకోవాలా?

## సామాన్యుల్ని కష్టపెడితే ఎవర్నీ వదలం

- అసెంబ్లీ వేదికగా సినీ ప్రముఖులకు సీఎం స్పష్టత
- బాలుడిని పరామర్శించకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని వ్యాఖ్య
- అరెస్టు వేళ పోలీసులతో హీరో దురుసుగా ప్రవర్తించారని వెల్లడి

**హైదరాబాద్:** సినీ ప్రముఖులు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, అదే సమయంలో మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరముందని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించడం తమ ప్రభుత్వ విధానమని.. అయితే, సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని స్పష్టంచేశారు. ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత సీఎంగా తనపైఉందని, వారినెవరు కష్టపెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టబోదన్నారు. పుష్ప-2 సినిమా బెనిఫిట్‌షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ శనివారం శాసనసభలో లేవనెత్తారు. ఓ మహిళ ప్రాణం పోయినా, ఆమె కొడుకు చావుబతుకుల్లో ఉన్నా ఫిల్మ్‌స్టార్ చేతులూపుకొంటూ రోడ్‌షో చేశారని... ఆ రోజు ఏం జరిగిందో ప్రకటన చేయాలని కోరారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "ఈనెల 4న బెనిఫిట్‌షోకు హీరో, హీరోయిన్లు వస్తారని సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు దరఖాస్తు చేసింది. అక్కడ 7-8 థియేటర్లు ఉండటంతో రద్దీని నియంత్రించడం కష్టమవుతుందని 3వ తేదీనే పోలీసులు అనుమతిని తిరస్కరించారు. థియేటర్‌కున్నది ఒకటే దారి కావడంతో వేల మంది అభిమానులను నియంత్రించలేమని, సెక్యూరిటీ ఇవ్వలేమనీ స్పష్టంచేశారు. అయినా 4న రాత్రి 9-9.30 గంటల మధ్య హీరో వచ్చారు. నేరుగా వచ్చి థియేటర్‌లో సినిమా చూసి వెళ్లిపోతే ఇంత ఇబ్బంది జరగకపోయి ఉండేదేమో. కానీ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ నుంచి చేయి ఊపుకుంటూ రోడ్‌షోగా వెళ్లడంతో థియేటర్ చుట్టూ వేల మంది అభిమానులు జమయ్యారు. హీరో కారును లోపలికి పంపించేందుకు గేటు తెరవడంతో వారంతా ఉప్పెనలా తోసుకురావడంతో రేవతి (మృతురాలు)తో పాటు ఆమె కుమారుడు ఒకవైపు... ఆమె భర్త, కుమార్తె మరోవైపు వెళ్లాల్సివచ్చింది. హీరోను థియేటర్ లోపలికి తీసుకువెళ్లే క్రమంలో అభిమానులను 50-60 మంది బౌన్సర్లు అడ్డదిడ్డంగా తోసేశారు. అప్పుడు

..2వ పేజీలో



మహిళ చనిపోయిందన్నా... హీరో రోడ్‌షో చేశారు... "ఆసుపత్రి నుంచి పోలీసులు వెనక్కి వచ్చేసరికి వేల మంది ఇంకా అక్కడే ఉన్నారు. థియేటర్‌లో హీరో బాల్కనీలో కూర్చుని ఉండటంతో అభిమానులు అతని వద్దకు వెళ్లేందుకు ఎగబడే పరిస్థితి నెలకొంది. పరిస్థితిని అదుపు చేసేందుకు హీరోను అక్కడి నుంచి పంపించాలనుకున్నారు. కానీ, పోలీసులను లోపలికి వెళ్లనీయకుండా థియేటర్ నిర్వాహకులు అడ్డుకున్నారు. ఏసీపీని చాలాసేపు హీరో వద్దకు వెళ్లనీయలేదు. చివరకు ఏసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హీరో వద్దకు వెళ్లారు. తల్లి చనిపోవడంతోపాటు కుమారుడు కోమాలో ఉన్న విషయాన్ని హీరోకు క్లియర్‌గా చెప్పారు. మీరిక్కడే కూర్చుంటే అభిమానులను నియంత్రించ లేమని, లాఠీఛార్జి చేయాల్సిన పరిస్థితి వస్తుందని, వెళ్లిపోవాలని సూచించారు. హీరో మాత్రం సినిమా పూర్తయ్యేవరకు వెళ్లబోనని చెప్పారు. అనంతరం డీసీపీ వెళ్లి మీరు వెళ్లకపోతే పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాల్సి వస్తుందని స్పష్టంచేశారు. రాత్రి సుమారు 12 గంటల సమయంలో ఆయన్ని బయటికి తీసుకొచ్చి బండి ఎక్కించారు. అప్పుడూ హీరో కారులో వెళ్లిపోకుండా బండెక్కి చేతులూ పుకొంటూ మళ్లీ రోడ్‌షో చేశారు. తొక్కిసలాటపై పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. ఏం జరిగిందో కోర్టుకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ఈక్రమంలోనే ఏ-11గా ఉన్న హీరోను 11 రోజుల తర్వాత అరెస్టు చేసేందుకు ఇంటికెళ్లిన పోలీసులతో ఆయన దురుసుగా ప్రవర్తించడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు" అని వెల్లడించారు.

సూర్య


# ప్రాణాలు పోతున్నా.. ఊరుకోవాలా?

**(మొదటిపేజి తరువాయి)** తొక్కిసలాట జరిగింది. హీరో లోపలికి వెళ్లాక గుంపును పోలీసులు క్లియర్ చేస్తే తల్లీకొడుకులు అక్కడ పడి ఉన్నారు. అంత తొక్కిసలాటలోనూ ఆ తల్లి తన కుమారుడ్ని జాగ్రత్తగా కాపాడుకున్నట్లు వీడియోలో చూశా. తల్లిప్రేమ ఎలా ఉంటుందో నాకు అర్థమైంది. ప్రాణాలు పోతున్నాసరే ఆమె తన కుమారుడి చేయిని గట్టిగా పట్టుకునే ఉంది. అలాంటి పరిస్థితుల్లో పోలీసులు వారికి ప్రథమచికిత్స చేసి హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లేసరికే తల్లి చనిపోయింది. బాలుడు కోమాలోకి వెళ్లిపోయాడు" అని వివరించారు.

**అర్ధరాత్రి జైలు తలుపులు తెరుచుకోవు...** "ఒక్కరోజు హీరోను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లినందుకు వెంటనే హైకోర్టుకు వెళ్లారు. అడ్జార్న్‌మెంట్, లంచ్ మోషన్ పిటిషన్లు వేసి బెయిల్ పొందారు. అదేరోజు రాత్రి 11-12 గంటలకు జైలు తలుపులు తెరిచి అతడ్ని వదిలిపెట్టాలని అడిగారు. అలా విడిచిపెట్టే ప్రొసీజర్ ఏమైనా ఉందా? నా ఇంటి విషయమైతే ఎంత రాత్రైనా తలుపులు తెరిచి పంపించొచ్చు. జైలు తలుపులు తెరవడం నా చేతిలో ఉండదు. ఎవరైనా చట్టప్రకారమే నడుచుకోవాలి. మనం ఎక్కడికి వెళ్తున్నాం. సినిమావాళ్లకు జవాబుదారీతనం ఉందో లేదో అనేది పక్కనపెట్టండి. కానీ.. పది, ఇరవయ్యేళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసినవాళ్లు తన స్నేహితుడిపై కేసు ఎలా పెడతారని నన్ను ప్రశ్నిస్తున్నారు. మీ స్నేహితుడైతే బారాఖూన్ మాఫ్ అవుతుందా? నా సోదరుడికే మాఫ్ లేదు. నేను ఈ కుర్చీలో కూర్చున్నా అంబేడ్కర్ చేసిన చట్టాన్నే అమలు చేస్తా. సినిమా పెద్దలకు నేను ఒకటే చెబుతున్నా. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలూ పొందండి. ప్రభుత్వం మీకు సహకరిస్తుంది. అది మా ప్రభుత్వ విధానం. కానీ, సినీపరిశ్ర మ అమానవీ యంగా ఉండొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు.

**హీరో ఏమైనా భగవత్ స్వరూపుడా?.. ఇది ఏ రకమైన మానవత్వం?...** "అల్లు అర్జున్‌ను అరెస్టు చేసే నాటికి రేవతి చనిపోయి 11 రోజులైనా హీరోగానీ, ఆయన కుటుంబ సభ్యులుగానీ ఆసుపత్రికి వెళ్లి చావుబతుకుల్లో ఉన్న ఆమె కుమారుడిని పరామర్శించలేదు. ఇది ఏరకమైన మానవత్వం? ఇలా వ్యవహరించిన వారిని పోలీసులు విధి నిర్వహణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తే ఒకాయన అడ్డగోలుగా ఎక్స్‌లో పెట్టారు. ఉద్యమ సమయంలో షూటింగులు నడవొద్దని చెప్పిన వ్యక్తులకు ఈ రోజు ఆ హీరో భగవత్ స్వరూపుడయ్యారు. ఆయన్ని పోలీసులు ముట్టుకుంటారా, అసలీ రాష్ట్రంలో ఏం జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు. పోయిన ప్రాణానికి విలువ ఇవ్వకుండా... అందుకు కారణమైన వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిస్తే తప్పుపట్టే ప్రజాప్రతినిధులను ఏమనాలి? ముఖ్యమంత్రిని బద్నాం చేయాలని, తిట్టాలని ఎంత నీచమైన భాష మాట్లాడారు? నాకేముంటుంది? ఆ సినిమాకు రాయితీలతోపాటు ప్రత్యేకషోలు వేసుకోవడానికి అనుమతులిచ్చింది మా ప్రభుత్వమే కదా... సినీ పరిశ్రమను ప్రోత్సహించాలనేది మా విధానం. అయితే, ప్రజల ప్రాణాలను తీసే వారినీ ఏమీ అనొద్దంటే ఎలా? స్టార్స్, ఫిల్మ్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ అని భావించేవారు ఎవరినైనా హత్య చేసినా కేసు నమోదు చేయొద్దని మీరు చట్టం చేయండి. అప్పుడు మేం దాన్నే అమలు చేస్తాం. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాల్సిందే. బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ఈరోజు వరకూ సినీప్రముఖులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఒక్కరోజు పోలీస్‌స్టేషన్‌కు పోయిన హీరో ఇంటి దగ్గర క్యూ కట్టి ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఆయనకేదో ప్రమాదంలో కాళ్లూ చేతులు పోయినట్లు, కిడ్నీలు దెబ్బతిన్నట్లు కన్నీరు కారుస్తున్నారు. నేను సూటిగా అడుగుతున్నా... తల్లి చనిపోయి, 20 రోజులుగా తొమ్మిదేళ్ల పిల్లాడు చావుబతుకుల మధ్య ఉంటే ఈ సినీప్రముఖులు ఒక్కరైనా ఆసుపత్రికి వెళ్లారా...? అంటే వారేం ఆలోచిస్తున్నారో నాకైతే తెలియదు. ఇది సిగ్గుపడాల్సిన విషయం. సీతక్కతోసహా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆసుపత్రికి పంపించి పిల్లాడి ఆరోగ్యంపై నిరంతరం నేనే పర్యవేక్షణ చేస్తున్నా" అని స్పష్టంచేశారు.

## ఐటీ శాఖలో పలువురికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు

**సమాచార సాంకేతికశాఖలోని పలువురు అధికారులకు వివిధ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను కేటాయిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.**

**అమరావతి:** సమాచార సాంకేతికశాఖలోని పలువురు అధికారులకు వివిధ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను కేటాయిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్‌వర్మను ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ ఇన్‌ఛార్జ్ సీఈవోగా నియమించారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అధికారి జి.గణేష్‌కుమార్‌కు ఏపీ ఐటీ అకాడమీ సీఈవో బాధ్యతలు అప్పగించారు. ఆర్టీజీఎస్ సీఈవో దినేష్‌కుమార్‌ను ఇ-ప్రగతి అథారిటీ సీఈవోగా, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్‌ను తిరుపతిలోని ఐఐడీటీ డీజీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీటీఎస్ ఎండీ ఎం.రమణారెడ్డికి శాప్‌నెట్ సీఈవో, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో పోస్టులు కేటాయించారు. ఆయా అధికారులకు అప్పగించిన ఇన్‌ఛార్జ్ బాధ్యతలు వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య మంచి

## సంబంధాలుండాలి

**సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర**

**సన్మానించిన హైకోర్టు న్యాయవాదుల సంఘం**

**సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రను ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.**

**అమరావతి:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రను ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. హైకోర్టు ప్రధాన



న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం చేతుల మీదుగా శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. అమ్మవారి దర్శనం కోసం విజయవాడ వచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆహ్వానించి, సన్మానించింది. హైకోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర మాట్లాడుతూ.. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య మంచి సంబంధాలు ఉండాలని అన్నారు. ఏపీ హైకోర్టులో బార్ అండ్ బెంచ్ మధ్య స్నేహపూర్వక సంబంధం ఉంటుందని గుర్తుచేశారు. ఇక్కడి హైకోర్టు సీజేగా పనిచేసిన కాలంలో తనను ఎంతో ఆదరించారని పేర్కొన్నారు. ప్రస్తుత హైకోర్టు సీజే మంచివారు, సౌమ్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు ఎన్.రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీహరి, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### వీళ్ళు మామూలోలు కాదు..

### ఇన్స్‌పెక్టర్‌కే టోకరా ఇచ్చిన

## సైబర్ నేరగాళ్లు..!

**ఇటీవల కాలంలో నెట్టింట్లో బూచోళ్లు ఎక్కువయ్యారు. అడ్డమైన లింకులు పెట్టి, డిజిటల్ అరెస్టుల పేరుతో అడ్డంగా దోచుకుని సైబర్ ముఠాలు.. వైఫైలా మన చుట్టూరా ఉన్నాయి. అలాంటి వాళ్ల ఉచ్చులో పడుతున్న బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే సైబర్ కేటుగాళ్ల బారిన పడకుండా కొన్ని కీలక సూచనలు చేశారు పోలీసులు.**



సైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజురోజుకి కొత్త వ్యూహాలు వేస్తున్నారు. విజయవాడకు చెందిన ఓ పోలీస్ ఇన్స్‌పెక్టర్‌కే ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం మీరు ముంబైలో రోడ్డు ప్రమాదం చేశారు.. ఒకరు చనిపోయారు. మీపై ముంబై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారని ఫోన్ చేసి బెదిరించారు. ఆపై డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నం చేశారు. అంతా క్షణాల్లో జరిగిపోవడంతో అప్రమత్తమైన పోలీసులు కూపీలాగే పనిలో పడ్డారు. అసలు ఏం జరిగిందంటే.. విజయవాడకు చెందిన ఒక సీఐ వ్యక్తిగత పనుల మీద ముంబై వెళ్లారు. అక్కడ ఒక హోటల్లో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ఇచ్చి గదిలోకి దిగారు. ఐదు రోజుల తర్వాత డిసెంబర 19వ తేదీన గురువారం విమానంలో విజయవాడకు వచ్చేశారు. శుక్రవారం ఉదయం ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడు. మీరు ముంబై వచ్చారా అని ఆరా తీశారు. అక్కడ ఒక రోడ్డు యాక్సిడెంట్ చేశారని.. మీ వల్ల ఒక వ్యక్తి చనిపోయాడని బెదిరించడం ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే ఎన్నో కేసులను డీల్ చేసిన సీఐకే అదే తరహా ఫోన్ రావడంతో కంగుతిన్నారు. ఫోన్ చేసిన వ్యక్తికి తనదైన శైలిలో ప్రశ్నలు వేసి క్లాస్ తీసుకోవడంతో నేరగాళ్లు ఫోన్ పెట్టేశారు. మాస్క్డ్ ఆధార్ ఇస్తే మేలు.. హోటల్లో ఇస్తున్న ఆధార్ కార్డు ఇతర వివరాలు ఎలా దుర్వినియోగం అవుతున్నాయనటానికి ఇది ఒక ఉదాహరణ. ప్రతి ఒక్కరూ మాస్క్డ్ ఆధార్ కార్డు ఇస్తే బాగుంటుందని పోలీసులు సూచిస్తున్నారు. ఆధార్ కార్డులోని 12 అంకెల స్థానంలో చివరి 4 అంకెలు మాత్రమే కనిపిస్తాయి మిగిలిన వాటి స్థానంలో ఎక్స్ గుర్తు ఉంటుంది. ఇలాంటి ఆధార్ కార్డులతో చాలా వరకు మోసాలు నివారించవచ్చని పోలీసులు చెబుతున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అక్కడ హోటల్లో బ్యాంకింగ్, ఆధార్ నెంబర్లతో సంబంధంలేని ఫోన్ నెంబర్లు ఇస్తే మేలని చెప్తున్నారు. మరీ ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.

# గంటలో తిరుమల వెంకన్న దర్శనం..

**(మొదటిపేజి తరువాయి)** మరిచిపోతున్నారు. అయితే, ఆపద మొక్కుల స్వామి దర్శనానికి వస్తున్న భక్తులు ఏ ఇబ్బంది లేకుండానే శ్రీవారిని సులభతరంగా దర్శించు కోవాలన్న ప్రయత్నం చేస్తున్న టీటీడీ ఈ మేరకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించింది. గంటల తరబడి వేచి ఉండకుండా శ్రీవారి దర్శనం త్వరితగతిన పూర్తయ్యేలా కసరత్తు చేస్తోంది. వీలైతే తిరుమల శ్రీవారి దర్శనం గంటలో పూర్తయ్యేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న టీటీడీ, ఈ మేరకు కార్యచరణ చర్చలు జరుపుతోంది. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తొలి పాలక మండలి సమావేశంలోనే టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు విదేశీ ప్రతినిధులతోనూ భేటీ అయ్యారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో నిపుణులైన విదేశీ ప్రతినిధుల బృందం టీటీడీతో చర్చలు కూడా జరుపుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ అమలుపై కసరత్తు చేస్తోంది. ఈ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు టీటీడీలోని ఐటీ వింగ్‌తో కలిసి పనిచేస్తోంది. డిసెంబర్ 24న తిరుమలలో జరిగే పాలకమండలిలో చర్చకు తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోంది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుడి ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ద్వారా దర్శన సమయాన్ని నిర్ధారించి, టోకెన్లు జారీ చేసే విధానంపై చర్చ నడుస్తోంది.



ఇలా టోకెన్ పొందిన భక్తులు కేటాయించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే అక్కడ ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్ లో స్కానింగ్ చేసి దర్శనానికి అనుమతించే అవకాశం ఉంటుంది. క్యూ లైన్‌లోకి వెళ్ళిన భక్తుడికి వెయిటింగ్ టైం లేకుండా గంట సమయంలోపే స్వామి వారి దర్శనం పూర్తి అవుతుందని టీటీడీ భావిస్తోంది. ఇలా టోకెన్లను భక్తులకు జారీ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కొండకు భక్తులు వెళ్లే ముఖద్వారం అలిపిరి తోపాటు తిరుమలలోనూ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తోంది. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయడం ద్వారా మరింత పారదర్శకత తీసుకొచ్చే అవకాశం ఉంటుందని టీటీడీ ఆలోచిస్తోంది. ఈ విధానం అమలు కోసం నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు ముందుకు వచ్చే ఏజెన్సీల నుంచి ఈ విధానాన్ని అమలు చేసి సక్సెస్ కావాలని చూస్తోంది. టీటీడీకి క్యూ లైన్ మేనేజ్మెంట్ మరింత ఈజీ అయ్యే అవకాశం ఉంటుందని భావిస్తోంది.

### శివాలయంలో నాగుపాము ప్రత్యక్షం..

## గర్భగుడిలో పడగవిప్పి..

ఆలయంలోని గర్భగుడిలోకి నాగుపాము ప్రవేశించిందని భక్తులకు తెలియడంతో వారంతా పెద్ద ఎత్తున అక్కడికి తరలి వచ్చారు. ఈ క్రమంలో భక్తులు నాగుపాముకు ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. గర్భగుడిలోని శివలింగం వద్ద పడగవిపి ఉన్న నాగుపామును భక్తులు తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించారు. పర్వదినం రోజున ఆలయ గర్భగుడిలోకి నాగేంద్రుడి రూపంలో స్వామివారు దర్శనం ఇవ్వడం శుభకరం అని పూజారి తెలిపారు.

## ఏపీ విద్యార్థులకు పండుగలాంటి వార్త..

**ముందుగానే సంక్రాంతి వచ్చేసిందోచ్**

**ఏపీలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. వారికి సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చేసిందోచ్.. కూటమి ప్రభుత్వం మరో స్కీం మొదలుపెట్టనుంది. జనవరి 1వ తేదీన ఈ పథకం ప్రారంభం కానుండగా.. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా..**



ఏపీ విద్యార్థులకు పండుగలాంటి వార్త వచ్చేసింది. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. కొత్త సంవత్సరం పూట జనవరి 1 నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా జాయిన్ అయ్యే ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించనుంది. న్యూఇయర్ కానుకగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీల విద్యార్థులకు ఉచిత భోజన పథకాన్ని అమలు చేయనుంది. ఈ స్కీం ద్వారా దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందనుంది. అటు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాల సంచులు పంపిణీ చేయగా.. సంకల్ప్ పేరుతో కేర్ టేకర్లను నియమించి ప్రత్యేకంగా క్లాస్‌లు కూడా నిర్వహిస్తోంది. కాగా, ప్రస్తుతం 45 వేల ప్రభుత్వ స్కూళ్లల్లో మాత్రమే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉన్న సంగతి తెలిసిందే.

### మహిళలకు ఉచిత బస్ పథకం అమలు దిశగా

## ఏపీ సర్కారు కీలక నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంక్రాంతికి అమలు చేయాలని భావించిన ప్రభుత్వం కొన్ని కారణాలతో మరికొంత కాలం వెయిట్ చేయనుంది. ప్రధానంగా ఈ ఉచిత బస్సు అమలవుతున్న కర్ణాటక, తెలంగాణలో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది.**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై తాజాగా దృష్టి




సారిస్తోంది. ఇందులో ప్రధానంగా మహిళల ప్రయాణానికి ఉచిత బస్ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఈ పథకం అమలుపై సమగ్రమైన అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**మంత్రుల కమిటీ ఏర్పాటు...** రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని చైర్మన్‌గా నియమించి, హోం శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రులను సభ్యులుగా చేర్చుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోం మంత్రి అనిత%ొ% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిలు ఈ కమిటీలు సభ్యులుగా వ్యవహరించబోతున్నారు

**పథకం అమలవుతున్న రాష్ట్రాల పర్యటన - అధ్యయనం..** గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో అనేక అంశాలని పేర్కొంది. ప్రధానంగా ఇప్పటికే ఈ పథకం అమలవుతున్న రాష్ట్రాలను సందర్శించి, అక్కడి అమలు విధానాన్ని పరిశీలించి, అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఈ కమిటీకి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చింది.

**ఏ రాష్ట్రాల్లో అమలవుతోంది?..** మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ఉచిత బస్ పథకాన్ని అమలు చేసిన కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోంది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతోంది.

**కమిటీ నివేదిక దేనిపై ఉండబోతోంది..** ప్రధానంగా ఈ క్యాబినెట్ పలు కీలక అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఎంతమంది మహిళలు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది? ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరి ప్రయాణించే మహిళల సంఖ్య ఎంత? పథకం అమలైన తర్వాత ఇతర రాష్ట్రాల్లో పెరిగిన ఆక్యుపెన్సి ఎంత? అందుకు అవసరమైన బస్సులు ఎన్ని? ఏ బస్సు సర్వీసులలో ఈ పథకాన్ని అమలు చేయాలి? కేవలం జిల్లాల వరకు మాత్రమే దీన్ని పరిమితం చేయాలనా? లాంటి అనేక అంశాలపై ఈ కమిటీ నివేదిక ఇవ్వబోతుంది

**సూపర్ సిక్స్ పథకాల్లో భాగం..** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఇది ఒకటిగా ఉంది. ఇప్పటికే ఇందులో భాగంగా దీపం పథకాన్ని అమలు చేసి సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్స్ ఉచితంగా అందించే పథకానికి ఇటీవలనే స్వీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. దీపావళి నుంచి ఈ పథకం ప్రస్తుతం అమల్లో ఉంది. ఈ పథకం ద్వారా మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఉచితంగా అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. మిగతా ఐదు పథకాలతో పాటు ఈ పథకం కూడా త్వరలో అమలులోకి రానుంది.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు ప్రయాణంలో ఆర్థిక భారం తగ్గించడంలో తోడ్పడుతుందన్న అభిప్రాయం ప్రభుత్వానిది. పథకం పూర్తి స్థాయిలో అమలవ్వడం ద్వారా మహిళలు మరింత స్వేచ్ఛగా, సురక్షితంగా ప్రయాణించగలగడం సాధ్యమవుతుందన్నది ప్రభుత్వ వర్గాల వాదన

గ్రామం సుభిక్షంగా ఉండాలని ఉద్దేశంతోనే

# ఘనంగా గ్రామోత్సవం

**పామిడి డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయము నందు శనివారం భక్తాదుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం సందర్భంగా






పామిడి అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పట్టణ పురవీధుల్లో స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ భజన గానములతో భజనలు చేసుకుంటూ మాల ధరించిన స్వాములు అందరూ భక్తాదులు ఊరేగింపులో పాల్గొన్నారు అనంతరం అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తాదులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలని అయ్యప్ప స్వామి గ్రామోత్సవం భక్తాదుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవం నిర్వహిస్తున్నారు ఎందుకంటే గ్రామంలో ఎక్కడైనా ప్రశాంతిగా ఉన్న గ్రామం అభివృద్ధి కాకున్నా అసలు గ్రామోత్సవం జరిపితే గ్రామం అన్ని రకాల అభివృద్ధి చెందడమే గాక పామిడి మండల ప్రాంతంలో రైతులు వ్యాపారస్తులు అందరు సుఖ సంతోషాంగా ఉండేందుకు ఈ గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రేమను పంచడమే దివ్యత్వం

తాత్వికులు గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట డిసెంబర్ 21 సూర్యన్యూస్ :** ప్రేమను పంచడమే దివ్యత్వమని ప్రముఖ తాత్వీకులు గెంటేల వెంకటరమణ అన్నారు. జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు



శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శనివారం సద్గురు శ్రీశివానంద భగవాన్ల జన్మదినోత్సవ పురస్కార మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత శివశ్రీ గెంటేల వెంకటరమణ-వసంత లక్ష్మి గురుదంపతుల పర్యవేక్షణలో శ్రీశివానంద గురు ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ప్రతినిధులు సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ గురూజీ అనుగ్రహభాషణం చేశారు. ప్రేమ దైవం రెండూ ఒకటే అన్నారు. అపారమైన ప్రేమను పంచడమే దైవత్వమన్నారు. సద్గురు జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లెళ్ళమూడి అమ్మవారి సుపుత్రులు, విశ్వజనని పరిషత్ ట్రస్ట్ వంశపారంపర్య ధర్మకర్త బ్రహ్మాండం రవీంద్రరావు-వైదేహి దంపతులకు సద్గురు శ్రీశివానంద ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కార ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ట్రాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్-రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరావు, డాక్టర్ చదలవాడ సుధా దంపతులు పాల్గొన్నారు. ఆత్మీయ అతిథిగా అల్ట్రాటెక్ సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (హెచ్ ఆర్) ఏవిఎన్ సతీష్ కుమార్-సువర్ణ దంపతులు, శ్రీశివానంద ట్రస్ట్ ప్రతినిధులు చిట్టినేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులు,జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు, తదితర జగ్గయ్యపేట ప్రాంత ప్రముఖులు, ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. సద్గురు పురస్కార గ్రహీత రవీంద్రరావు మాట్లాడుతూ విశ్వజననిగా ఈ భూమిపై అవతరించిన మాతృమూర్తి జిల్లెళ్ళమూడి అమ్మవారు అనంతమైన ప్రేమ స్వరూపమన్నారు. సద్గురు శ్రీ శివానందులను లోకబంధు అని అమ్మవారు పిలిచేవారని అన్నారు. సభలో అతిథులను వెంకటరమణ-వసంత లక్ష్మి దంపతులు, ఆనంద శంకర్-డాక్టర్ హర్షిత దంపతులు ఘనంగా సత్కరించారు. కాగా సభా కార్యక్రమాల అనుసంధానకర్తగా డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు. తొలుత సద్గురుమూర్తికి అభిషేకం, అలంకరణ, బిల్వార్చన, నృత్యార్చన, నాథార్చన, వేదార్చన, పల్లకీసేవ, రుద్రహోమం, పూర్ణాహుతి అనంతరం సంగీత కచేరీ, అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

పేద విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు



**నంద్యాల డిసెంబర్ 21 సూర్య న్యూస్** పట్టణ పరిధిలోని పరివర్తన లైఫ్ సెంటర్ లో జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పేద విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా రంగా ఉంది అని తెలియజేశారు. మన ప్రియతమ నేత రైతు బిడ్డ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ పేద. మధ్యతరగతి. అన్ని వర్గాలకు అహర్నిశలు కృషి చేస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటున్న ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ విద్యాలయంలో ఘనంగా గణిత దినోత్సవం

**చర్ల డిసెంబర్ 21 సూర్య న్యూస్:** చర్ల లోని రాహుల్ విద్యాలయంలో గణిత దినోత్సవం సందర్భంగా ప్రధానాచార్యులు వర్మ రాజు అధ్యక్షతన శనివారం ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు గణిత దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థులు గణితం విశిష్టతను తెలుసుకుంటారని, గణితం సాధన చేయడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ తో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, ప్రపంచంలో ఐటీ రంగం అభివృద్ధి చెందింది అంటే దానికి మూలం గణితమేనని, అలాగే గణితంలో రాణించడం వలనే ప్రపంచ దేశాలలో భారతీయులు మన్ననలు పొందుతున్నారని, మీరు కూడా గణితం పై ఆసక్తి పెంచుకుని గణితంలో పట్టు సాధించాలి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు గణిత శాస్త్రవేత్తల గురించి ముఖ్యం గా ఆర్యబట్ట ,శ్రీనివాస రామానుజన్ గురించి గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం గణిత విషయాలను తెలియ పరిచే సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎంవీల్ నరసింహ రావు,దగ్గుపల్లి రాజా,లావణ్య, సంధ్య,కోమలి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.




పులివెందులలో ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు



**పులివెందుల డిసెంబర్21 సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, జన్మదిన వేడుకలు పులివెందులలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, అనంతరం వికలాంగులకు మరియు పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ధ్యానంతో అత్యుత్తమ ఆధ్యాత్మిక ఫలితాలు..!

**దేవనకొండ డిసెంబర్ 21 సూర్య న్యూస్:** సనాతన ధర్మంలో అత్యంత ప్రాచీనమైన యోగ ధ్యాన సాధన ద్వారా ఆధ్మాత్మికంగా అత్యుత్తమ ఫలితాలు పొందవచ్చని రామచంద్ర మిషన్





సంస్థ ప్రతినిధి ఆకుల శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ధ్యానమంటే ఏకాగ్ర తా, స్వీయ నియంత్రణ, మనసుని అదుపులో నుంచి ఆలోచనలు లేని ఒక ప్రక్రియ విధానమే ధ్యానం అని ధ్యానం చేయటం వలన మన మానసిక శారీరక రుగ్మతలు పోతాయని అన్నారు. ధ్యానం చేయటం వల్ల మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా 10 లేక 15 నిమిషాల పాటు ప్రతిరోజు ధ్యానం చేయటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ యు పి ప్రధానోపాధ్యాయులు బత్తిన ఉచిరప్ప,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఏ.ఉచ్చిరప్ప,కరెస్పాండెంట్ రఘునాథ్,శాంతి,ఉపాధ్యాయులు జి గోపాల్, షబానా, శ్రావణి,లక్ష్మీదేవి,వసంత,రంగస్వామి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు





**అనంతపురం డిసెంబర్ 21సూర్య న్యూస్** జగన్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కట్టుబడి తానీషా ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక కమలానగర్ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయినా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి పాల్గోన్నారు సంఘాన్ని ఉద్దేశించి జగన్ ప్రజాసంక్షేమ సంఘం సభ్యులు అనేకమైన సేవ కార్యక్రమాలు చేస్తున్నారని వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జె పి యస్ యస్ జిల్లా అధ్యక్షులు షాషావలి, నూర్, జబిల్లాహ్,రాధాకృష్ణ ఆశ్రమ మేనేజర్ బాషా తదితరులు పాల్గోన్నారు.

## రెవెన్యూ సదస్సుల వల్లనా రైతులకు ఉపయోగమా..!

అధికారులకు ఉపయోగమా..!

**పామిడి డిసెంబర్ 21 సూర్యన్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతు సదస్సు కార్యక్రమాలు రైతులకు మంచి జరిగేనా జరగవా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.




మండల పరిధిలో కొన్ని గ్రామాలలో రైతు సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సుల ఎదుటే తాసిల్దార్ ఎదుటే గొడవలకు చేసుకుంటున్నారు గతంలో పనిచేసిన ఆ సంబంధిత అధికారులు చేతివాటాలు తీసుకొని సాగులో ఒకరు ఉన్న మరొకరిపై పట్టాలిస్తూ కేవలం పైసాల కోసం పనిచేశారని ఏ గ్రామంలో చూసిన రెవిన్యూ సదస్సులో మాకు సరైన సమాచారం ఇవ్వకుండా గతంలో పనిచేసిన విఆర్వోలు మా భూమిని మరొకరికి ఆన్లైన్ చేసి మాకు పొట్ట కొట్టారు ఇప్పుడు జరిగే రెవెన్యూ సదస్సులొ మండల తాసిల్దార్ అందరికీ న్యాయం చేయాలంటున్నారు ఎందుకంటే కొన్ని సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్న వారిని కాదని ఇప్పటికి కూడా కొంతమంది నాయకులు మాటలు విని అధికారులు పచ్చని గ్రామాలలో చిచ్చులు పెడుతున్నారు. అలాంటివన్నీ పక్కన పెట్టి నిజమైన రైతుకు న్యాయం చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**హొళగుంద డిసెంబర్ 21సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వైసీపీ నాయకులు, జగనన్న అభిమానులు,




పిల్లలు, పెద్దలు, భారీ ఎత్తున జరిపారు. ఈ నేపథ్యంలో వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్ల, వైకాపా యువ నాయకుడు దర్గన్న, ఎస్కే.గిరి తదితరులు కేక్ కట్ చేశారు. మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం జగనన్న చేసిన కార్యక్రమా లను గుర్తు చేసుకున్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జగన్మోహన్ రెడ్డి జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే రానున్న ఎన్నికల్లో వైకాపా తిరిగి అధికారంలోకి వచ్చేలా పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ తర్వాత ఎల్లార్తి శేక్షావలి,షాషావలి, దర్గా ఆవరణలో అభాగ్యులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుండి ఆలూరు లో ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న పుట్టిన రోజు వేడుకలకు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ఆలూరుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి భర్త సింధువాళ్ళం హనుమప్ప, నాయకులు పల్లి ఈరణ్ణ, హేసాన్,రాజా విరాట్, సద్దాం,శంక్రి,మల్లి,దరగన్న రామకృష్ణ స్వామి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గోరంట్ల డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పులేరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులేరు వెంకటరమణ పల్లి గ్రామపంచాయ తీలలోని వైఎస్ఆర్సిపి నాయకులు శ్రేణులు కార్యకర్తలు పాల్గొని భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంచిపెట్టారు అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులేరు సర్పంచ్ ప్రభాకర్ స్వామి, వెంకటరమణ పల్లి సర్పంచ్ అశ్వర్థరెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు సురేష్ రెడ్డి,జీనవాండ్లపల్లి సాయి కృష్ణ,వైఎస్ఆర్సిపి శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధుల నడుమ ...కేక్ కట్ చేసిన మాజీ మంత్రి శంకరనారాయణ







**పెనుకొండ డిసెంబర్ 21 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మాజీ మంత్రి శంకర్ నారాయణ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు. శంకర్ నారాయణ కేక్ కట్ చేసి వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వైఎస్ జగన్ కృషి చేశారని అన్నారు. అలాంటి గొప్ప నేత జన్మదినం జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. రొద్దం, గోరంట్ల, సోమందేపల్లి, పరిగి, పెనుకొండ మండలాల నుంచి పార్టీ శ్రేణులు తరలి రావడంతో శంకర్ నారాయణ నివాసం సందడిగా మారింది. కార్యక్రమంలో ఎంపీపీ లు గంగరత్న, ప్రమీల, రామాంజినమ్మ , వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరత్నం, ఫరుక్,రాంమోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, నూర్ మహ్మద్, బి. నారాయణ రెడ్డి, తుంగోడు నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ వేణు , కలిపి శీన, యూత్ నరసింహా మూర్తి, సద్దాం, న్యామత్,ఫరిద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు
# క్షమాపణ చెప్పాలి

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి డిమాండ్**

**బిట్రగుంట డిసెంబర్ 21 సూర్య న్యూస్** హెూమ్‌మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుశ్చిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పక పోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి




జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శనివారం బోగోలు అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ మూడురోజుల క్రితం భారత పార్లమెంట్‌లో జరిగిన చర్చల్లో అంబేద్కర్ గురించి వారి విధానాల గురించి అవమానకరంగా మాట్లాడి భారత జాతిని అమిత్‌షా అవమానపరిచారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కాని ఆయన చేసిన వ్యాఖ్యలపై చింతిక పోగా ఎదురుదాడి చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం లేకుంటే 141కోట్ల మంది ప్రజలు భారతదేశంలో నివశించేవారా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించారని తెలిపారు. . సిపిఎం నాయకులు మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్‌డిఏలో ఉన్నటు వంటి భాగస్వామ్య పక్షాలు ఖండిరచిక పోవడం చాలా అన్యాయం అన్నారు. బడుగువర్గాల ఓట్లు కావాలేకాని నాయకులను అవమానిస్తే ఖండిరచరన్నారు. సిపిఐ నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ అవమానకరంగా మాట్లాడిన వారు క్షమాపణ చెప్పకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు ఇజ్రాయిల్, దళిత నాయకులు రవిచంద్ర, ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసయ్య, ఎస్‌కె భాషా, తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి
# పుట్టినరోజు వేడుకలు

**కావలి డిసెంబర్ 21 సూర్య న్యూస్** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ





ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమాలు నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పండుగల కనిపిస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు. నవరత్నాలు పేరుతో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకే కాకుండా కులం మతం ప్రాంతం పార్టీ చూడని ఏకైక సీఎంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ఒక్క పిలుపుతో ఊరువాడ ఎవరికి తగ్గా వారితో పండగ వాతావరణం లో ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు వైయస్ జగన్ పుట్టినరోజు పురస్కరించుకొని దివంగత ముఖ్యమంత్రి వైయస్ విగ్రహానికి పూలమాల వేసి భారీ జనసంద్రం మధ్య కేక్ కట్ చేశారు.అనంతరం కార్యకర్తలకు కేక్ తినిపించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇన్చార్జులు, వార్డ్ నెంబర్లు, మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు,ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

**మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు**

**రాయనపాడులో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్.**

**టోర్నమెంటును ప్రారంభించిన కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట



కృష్ణప్రసాదు పేర్కొన్నారు. తెలుగుజాతి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడులో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ను శాసన సభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. టీడీపీ నాయకులు కాటంనేని పూర్ణచంద్రరావు ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా దిశా కమిటీ సభ్యులుగా సర్పంచ్ సువర్ణ ఆశ్వర్త రెడ్డి




**గోరంట్ల డిసెంబర్ 21 సూర్య న్యూస్** మండలం లోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి ని శ్రీ సత్య సాయి జిల్లా దిశ కమిటీ మెంబెర్ గా ఎంపిక చేశారు , ఈ సందర్భంగా ఎన్నికకు కృషి చేసిన మంత్రి ఎస్ సవిత మరియు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి కి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే శనివారం పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన మొదటి దిశ కమిటీ మీటింగ్ లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు మరియు దిశ కమిటీ ఆధ్యక్షులు బి.కె పార్థసారథితో పాటు మలసముద్రం పంచాయతీ సర్పంచ్ మరియు దిశ కమిటీ మెంబెర్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి, దిశ కమిటీ మెంబర్లు. తదితరులు పాల్గొన్నారు.

## 38 వార్డు వైయస్సార్ నగర్ లో ఇద్దరు టిడిపి నాయకులు
# అక్రమ నిర్మాణాలు..!

**రేకుల షెడ్లతో అక్రమ నిర్మాణాలు..చేతులెత్తేసిన రెవెన్యూ,మున్సిపల్ అధికారులు..!**


**నంద్యాల డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** నంద్యాల నియోజకవర్గం వైయస్సార్ నగర్ 38 వార్డు ప్రాంతంలోని



శివాలయం సమీపం లో గల %నా=దీజ% కాలువ గట్టు మీద 38 వార్డుకు చెందిన ఇద్దరు అధికార పార్టీ నాయకులు అనధికారికంగా షెడ్ల నిర్మాణాన్ని చేపట్టారు.నంద్యాల మున్సిపల్ నుండి ఏ విధమైన అనుమతులు లేకుండా ఇష్టారీతిన నిర్మాణాలు చేస్తున్నారని వార్డు ప్రజలు స్థానిక వైసిపి నేతలు విమర్శిస్తున్నట్లు సమాచారం %నా=దీజ% మున్సిపల్ ,రెవెన్యూ అధికారులుకు ఫిర్యాదులు వెళ్లినా కానీ అధికార పార్టీ నాయకులు కావడంతో అధికారులు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు 38 వార్డు వైఎస్ఆర్ నగర్ లో %నా=దీజ%, కాలువ మీద నిర్మాణాలు చేపట్టడమే కాకుండా కాల్వ గట్టుమీద భారీ ఎత్తున రేకుల షెడ్లతో నిర్మాణం చేశారని,ఈ రేకుల షెడ్డు పూర్తి కావడంతో అధిక అద్దె కు ఇచ్చే ఆలోచనలో ఇద్దరూ టిడిపి నాయకులు ఉన్నట్లు సమాచారం ఇద్దరు నాయకులు ఈ నిర్మాణ పనులకు నంద్యాల మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి



అనుమతులు లేవు. కానీ అనుమతులు లేకుండా నిర్మించడం వల్ల అక్రమ నిర్మాణాలకు వైఎస్ఆర్ నగర్ అడ్డాగా



మారనుంది తెలుస్తుందిఏకంగా %నా=దీజ% కాల్వ గట్టు మీద నిర్మిస్తున్న ఈ షెడ్ల వ్యవహారంలో %నా=దీజ% అధికారులు ఎందుకు స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి,ఇద్దరూ అధికార పార్టీ నాయకులు కావడంతో



అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రచారం జరుగుతుంది.భారీ ఎత్తున జరుగుతున్న ఈ రేకుల షెడ్ల అక్రమ నిర్మాణాలపై నంద్యాల మున్సిపల్ ,రెవిన్యూ, %నా=దీజ% అధికారులు చేసేదేమీ లేక చేతులెత్తేసారని, సమాచారం, కాలువ గట్టు ఆక్రమణలకు గురవుతున్న కానీ %నా=దీజ% అధికారులు మాత్రం ఏవీ పట్టనట్లుగా వ్యవహరించడం విమర్శలకు దారితీస్తుంది ,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి %నా=దీజ% అధికారులపై చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మున్సిపల్, రెవెన్యూ, %నా=దీజ% అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే కబ్జా చేసిన అధికార పార్టీ నాయకుల నుండి అన్యాక్రాంతం అవుతున్న స్థలాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

**మహానంది డిసెంబర్ 21సూర్య న్యూస్ :** గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని మహానంది మండలం ఎం తిమ్మాపురం గ్రామంలోని కేజీబీవీ





పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ రామా నుజన్ గణితశాస్త్రంలో ఎన్నో ఫార్ములాలను కనుగొన్నా రన్నారు.1887లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభ తరమైన పరిష్కారాలను కొనుగొన్నారని తెలిపారు. 32 వయస్సులోనే ఆయన మరణించడం దురద ష్టకరమన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సైన్స్ భావ జాలాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. తర్వాత విద్యార్థులు సాంస్క తిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్రం ఉపాధ్యాయునిలు జి లక్ష్మిదేవి, పి.వసంత, పి. షహదున్నిసా, పి.శాలిని, వి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**లింగాల డిసెంబర్ 21 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని లింగాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను లింగాల మండలా ధ్యక్షురాలు, అలవలపాటి రమాదేవి ఆధ్వ ర్యంలో బస్టాండ్ దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో భారీగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు,లింగాల గ్రామ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాగులో లేని డీకేటి భూములను రద్దు చేయాలి

**లింగాల డిసెంబర్ 21 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల లింగాల మండలం లింగాల గ్రామంలో సాగులో లేనటువంటి డీకేటీ లను రద్దు చేయాలని రెవెన్యూ సదస్సులో తహసిల్దార్



కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు,సాగులో లేనటువంటి డీకేటీ లను మరియు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా ఆన్లైన్లో నమోదు చేసిన పేర్లను రద్దు చేయాలని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. గతంలో చాలా మంది కి డీకేటీ పట్టాలిచ్చారు,ఆ ఇచ్చిన వాటిలో చాలా మంది భూములను సాగు చేసుకోవడం లేదు.అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా కొంతమంది పేర్లను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది.రెవెన్యూ అధికారులు వెంటనే విచారణ జరిపి సాగులో లేనటువంటి భూములను రద్దు చేయాలని టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు.గతంలో భూములు ఉన్న కూడా అనర్హులకు అసైన్మెంట్ కమిటీలో భూములు ఇచ్చారని వీటి పైన కూడా పూర్తిగా విచారించాలని కోరారు.సాగు లేని కొండలు గుట్టల కు ఇన్సూరెన్స్ లు ఇన్పుట్ సబ్సిడీ లు తీసుకుంటూ ప్రభుత్వ డబ్బులను అక్రమంగా తీసుకుంటున్నారని, ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామేశ్వర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు ఎన్నిక

**శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**




**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** విజయవాడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నందిగామ నియోజకవర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 17 డీసీ కమిటీల చైర్మన్లు ఆయన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కోట వీరబాబు కి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను రక్షిస్తూ సకాలంలో ఎన్.ఎస్.పి ద్వారా సాగునీటిని వ్యవసాయ భూములకు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఆయనకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు సూచించారు. ఎన్.ఎస్.పి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి, రైతులు, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# జగన్ జన్మదిన సందర్భంగా సంబరాలు

**కొడుకు జన్మదిన సందర్భంగా తండ్రికి వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం**

**పామిడి డిసెంబర్ 21 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో పామిడి పట్టణంలో ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కత్రిమల చెన్నకేశవరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం లోను ఏదో ఒక మంచి ఉద్దేశంతో అనేక పథకాలను ప్రవేశపెట్టిన జననేత జగన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నోజరుపుకోవాలి ఎందుకంటే ఇలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రం అన్ని విధాల బాగుపడడమే గాక ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా చొరవ చూపి ఎవరు ఊహించని పదవులు ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది జగన్మోహన్ రెడ్డి అధికారంలో



లేక నాలుగు నెలలు గడిచిన అప్పుడే జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు ముఖ్యమంత్రి అందరికీ మంచి జరుగుతుందని ఉద్దేశంతో రాష్ట్రం ప్రజలు అన్ని విధాల బాగుపడతారని ఇలాంటి జననేత జగన్ రాబోయే రోజుల్లో మంచి పదవులు అనుభవించు రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకునే చూడాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, గౌస్




,ఓబులేష్ ,రామచంద్ర ,బాలకృష్ణ రజాక్ ,పెద్దకాల వినోద్ ,ఎర్రగుడి సుధాకర ,చుక్కల సూరి ,వంక రాజుకాలువ,సూరి ,నాగ శివ ,నరసింహా, తుల్లా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ,కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# కేసీ కెనాల్ ప్రాజెక్ట్ ఎన్నిక ఏకగ్రీవం

**నంద్యాల డిసెంబర్ 21 సూర్య న్యూస్** కర్నూలు-కడప కెనాల్ (కేసీ కెనాల్) కమిటీ అధ్యక్షునిగా శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు బన్నూరు రామలింగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గం చెందిన బన్నూరు రామలింగారెడ్డి పేరును జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆయన పేరు ప్రకటించారు. అనంతరం ఆయనకు శాలువా పూలమాలలు వేసి సత్కరించారు. శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం నేతలు, మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షుడు ఉల్లి మధు, ఇతర రైతు సంఘం నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరాల మౌళీశ్వర రెడ్డి, సివి సుదర్శన్ రెడ్డి, పాశం వెంకటరాజు, ఉమా, లక్ష్మీనారాయణ గౌడ్ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనుల పై విచారణ అధికారిని

# నియమించాలి

**ఈ ఓ ఆర్ డి కు వినతి పత్రం అందజేసిన ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్**

**మంత్రాలయం డిసెంబర్ 21 సూర్య న్యూస్** మండల పరిధిలో ని రచ్చుమర్రి గ్రామ పంచాయతిలో 2019 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి పనుల పై (వివిధ 15వ ఆర్థిక సంఘం, జనరల్ (గ్రాంట్) ద్వారా జరిగిన పములన్ని సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ (2) (%జీ%)( 1) ప్రకారం తనిఖీ చేయుటకు గాను మూడు ముఖ్యమైన తేదీలను, సమయ మును కేటాయించాలని కర్నూలు జిల్లా ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ అడ్వైసర్ విజయ కుమార్ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఓ ఆర్ డి ప్రభావతికు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో రభ్చమర్రి గ్రామ పంచయతిలో జరిగిన అభివృద్ధి పమల గురించి సమచారం కోరగా, పంచాయతి కార్యాదల్శి మహష్ తప్పుల తడకగా సమాచారం ఇచ్చారని, సమాచారం ఇచ్చిన అభివృద్ధి పమలను నివృత్తి చేసుకోవడానికి,క్షుణ్ణంగా వివరించుటకు, అభివృద్ధి జరిగిన ప్రదేశాలను పరిశీలించుటకు ఒక అధికారిని నియమించాలని కోరారు.సమాచారం ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు తెలుసుకోవాల్సిన భాధ్యత ప్రజలుకు ఉందని, కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005 వ సంవత్సరంలో అమలులోకి తెచ్చిందని ఆయన అన్నారు.ప్రతి పనిలో పారదర్శకత ఉండాలనే ఉద్దేశ్యంతో ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ పనిచేస్తుందని తెలిపారు.



## ప్రపంచ గణిత మేధావి రామానుజన్

# జన్మదిన వేడుకలు

**గుంతకల్లు డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో గణిత విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన ప్రపంచ గణిత మేధావి అయిన రామానుజన్ జన్మదినమును పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మిగనూరు డిగ్రీ కళాశాల సూపరింటెండెంట్ మద్దిలేటి మాట్లాడుతూ....విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితము పట్ల ఆసక్తిని పెంచుకొని మేధావులుగా ఎదగాలనీ సూచించడం జరిగింది. అలాగే కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మాట్లాడుతూ... రామానుజన్ గణితంలో చేసిన ఆవిష్కరణలను, గొప్ప విషయాలను వివరనాత్మకంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులకు పోటీల నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఓబులేష్, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ జమీలాబీబి ,కామర్స్ విభాగాధిపతి డా. పి. జనార్ధన్ శాస్త్రి ,గణిత విభాగం అధ్యాపకులైన డి హుసేనయ్య, బి శివప్రసాద్, మరియు కామర్స్ అధ్యాపకులు ఎన్ ఎ అల్తాఫ్ పాల్గొనడం జరిగింది.



## నేడే దామర ఒడ్డు అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం

**గోరంట్ల డిసెంబర్ 21 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డు అయ్యప్ప స్వామి 16 వ మండల పూజా కార్యక్రమాలు నేడు ఆదివారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి మొదట సుప్రభాత సేవ,గంగ పూజ, గణపతి పూజ, కలశ స్థాపన, నవగ్రహారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన పంచామృత అభిషేకం, హెూమము మధ్యాహ్నం ఒంటిగంటకు దేవాలయం నందు అన్నదాన కార్యక్రమం తదనంతరం సాయంత్రం 6 గంటల నుండి ప్రముఖ పురవీధులలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పూల పల్లకి మరియు విద్యుత్ దీపాలంకరణతో వాయిద్య గోష్టితో అయ్యప్ప స్వామి ఊరేగింపు తదుపరి స్వామివారి మంగళహారతి తీర్థప్రసాదాలు వినియోగం జరుగునని కమిటీ సభ్యులు తెలిపారు. పై కార్యక్రమములు అన్ని రాజ పురోహితులు భాస్కర తారనాథ శర్మ, మేఘనాథ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. కావున అయ్యప్ప మాల దీక్ష దారులు భక్తదులు మండల ప్రజలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలనని తెలిపారు. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించగలవారు స్టేట్ బ్యాంక్ అకౌంట్ నెంబర్:36338340506 కి సహాయము అందించగలరని తెలిపారు.



# జనసంద్రం మధ్య జననేత జగనన్న పుట్టినరోజు వేడుకలు

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 21 సూర్య న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్ట రేణుక అధ్వారంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుట్టా నీలకంఠ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, అనుబంధ విభాగాల రాష్ట్ర వీర శైవ లింగాయత్ అధ్యక్షులు రుద్ర గౌడ్ పాల్గొన్నారు. , ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పండుగల కనిపిస్తుందని, జగన్మోహన్ రెడ్డి గారు ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా వైయస్ విగ్రహానికి పూలమాల వేసి భారీ జనసంద్రం మధ్య కేక్ కట్ చేశారు



బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసి బుట్ట ఫౌండేషన్ తరపున ప్రభుత్వ ఆసుపత్రికి 200 కుర్చీలు మరియు బెడ్ షీట్లు, పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సహకరిస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని బుట్ట నీలకంఠ అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్



చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్చార్జులు, కో ఆప్షన్ నెంబర్లు, మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు,ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్‌గా...

# కోట వీరబాబు ఎన్నిక

**శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** విజయవాడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నందిగామ నియోజకవర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. విజయవాడలోని జలవన రుల శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 17 డీసీ కమిటీల చైర్మన్లు ఆయన్ని శనివారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఎన్.ఎస్.పి కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కోట వీరబాబు కి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను రక్షిస్తూ సకాలంలో ఎన్.ఎస్.పి ద్వారా సాగునీటిని వ్యవసాయ భూములకు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఆయనకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు సూచించారు. ఎన్.ఎస్.పి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి, రైతులు, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమంలో జననేత జగనన్నకు

# సాటి మరెవరూ లేరు

**జగనన్న జన్మదిన వేడుకల్లో జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి కురువ శశికళ కృష్ణమోహన్**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గం ఆలూరు పట్టణంలో సర్కిల్ లో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయా మండల వైసీపీ నాయకుల, కార్యకర్తల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగనన్న చిత్రపటం ముందు అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను వైసీపీ సీనియర్ నేతలు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి కురువ శశికళ కృష్ణమోహన్ మాట్లాడుతూ పేదల సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎంపిపి తనయుడు వీరేష్, మార్లమడికి కృష్ణమోహన్,చిన్న ఈరన్న, మరియు వైసీపీ నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న- సీఐ జయానాయక్

**రాయదుర్గం డిసెంబర్ 21 సూర్య న్యూస్** వాహనాలు తనిఖీ లో భాగంగా శనివారం రాయదుర్గం పట్టణంలోని బీటీపీ రోడ్డు వివిధ మార్గాలలో హెల్మెట్ లేని వాహనాలు లైసెన్స్ లేని వాహనాలు ట్రైనింగ్ లేని వాహనాలను ఆపి సూచనలిస్తున్న పట్టణ సిఐ జయానాయక్, అనంతరం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం నేరమన్నారు, హెల్మెట్ లేకుండా వాహనాదారులు నడపకూడదంటూ తన సొంత డబ్బులతో హెల్మెట్లో వాహనదారులు కొనిచ్చి మానవత్వం చాటారు, అనంతరం వాహనాదారులకు త్రిబుల్ రైడింగ్ మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదంటూ పలు సూచనలు ఇచ్చారు, అనంతరం ప్రతి ఒక్క వాహనదారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు వాహనాలు ఇస్తే తగు చర్యలు చేపడతామన్నారు.



## భవన నిర్మాణం కొరకు విరాళం ఇచ్చిన

# ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల డిసెంబర్ 21 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్బంగా స్థానిక బిఎస్ఎన్ ఎల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప 20 వేల రూపాయలు, 21 వ వార్డ్ కౌన్సిలర్ కౌన్సిలర్ కోడి రమణ 20 వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలు విరాళాలను కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి విరాళాల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు విరాళాలు అందజేయడం అభినందనీయం అని, ప్రతి ఒక్కరు సామాజిక సేవా భావం తో స్వచ్ఛందంగా విరాళాలు అందజేసి నూతన భవనం పూర్తి చేసేందుకు సహకరించాలని విరాళాలు అందజేసిన చిన్నప్ప, కోడి రమణ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు దాతలు ముందుకు వచ్చి స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవల విస్తృత కు చేయూత అందించాలని ఆయన కోరుతూ, విరాళాలు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ లు కిశోర్, ఖాదర్ బాషా సేవాసమితి సభ్యులు బండారు రాజు, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట డిసెంబర్ 21 సూర్యన్యూస్** పట్టణంలోని కోదాడ రోడ్డులో ఉన్న వైసీపీ కార్యాలయంలో శనివారంవైసీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు



వేడుకలు ఘసంగా జరుపుకున్నారు.పత్రాణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రథసారథి,పేదవాడి గుండె చప్పుడు జగన్మోహన్ రెడ్డి అంటూ ప్రశంసించారు. కేక్ కట్ చేసి రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీ చూడం అంటూ అర్హులైన ప్రతి పేదవాడికి తన పథకం ప్రతి ఇంటికి చేరువ అవ్వాలి అని తపన పడ్డ జగన్ మంచి మనసును వైసీపీ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘాల అధ్యక్షులు మార్కాపూడి గాంధీ, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా,ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, నంబూరు రవి, చల్లా వైకుంఠ రావు, సర్పంచ్ బ్రహ్మం, సంపత్ విజిత, బద్దు నాయక్, పెంటి శ్రీనివాస్, చాపల వెంకటేశ్వర్లు, పెంటయ్య, ఏసు, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎన్నిక లాంఛనం

**పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేసిన కోట వీరబాబుకు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి**

**అభినందనలు తెలియజేసిన విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఎన్టీఆర్ జిల్లా నేతలు ఏకతాటిపైకి వచ్చారు. జిల్లాకు చెందిన సీనియర్ నేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబుకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు మరియు నందిగామ నియోజకవర్గానికి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవికి మద్దతు పలికిన ఎంపీ కేశినేని చిన్ని, పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాస్ పాటుగా ప్రాజెక్ట్ పరిధిలో 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లందరికీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.శనివారం నాడు జలవనరుల శాఖ శిక్షణ కేంద్రంలో జరిగిన సమావేశంలో తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, కోట వీరబాబు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచారని, స్వర్గీయ దేవినేని రమణ హయాం నుండి నేటి వరకు అనేక కార్యక్రమాలు, పదవులు నిర్వహించి ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వారి సేవలను గుర్తించి నా వంతు సాయం అందించాలని ఈ పదవికి సూచించడం జరిగింది. ఈ నేపథ్యంలో జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం ఎమ్మెల్యేలు అందరూ సహకరించారని, మరిముఖ్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సహకరించారని అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. కోట వీరబాబు భవిష్యత్ లో మరన్ని అధిరోహించి భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఛైర్మన్లు, నందిగామ నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



సూర్య
ఆదివారం 22 డిసెంబర్, 2024

# పొరపాట్లను సరిదిద్దండి

### రెవిన్యూ సదస్సులో రైతుల విన్నపాలు

**జగ్గయ్యపేట డిసెంబర్21 సూర్యన్యూస్** వత్సవాయి మండలం పొలంపల్లి గ్రామంలో శనివారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు.గ్రామంలో రెవెన్యూ సమస్యలపై అవగాహన



కల్పించి రైతుల నుండి అర్జీలను స్వీకరించారు.పోలంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో రీ సర్వే నంబర్ 165లో య.17.52 సెంట్ల భూమిలో శ్రీలక్ష్మీ నారాయణస్వామి వారికి య 1.00 సెంట్లు మాత్రమే ఉంటే దేవాలయ శాఖ అధికారులు అనాలోచిత నిర్ణయాల వలన సర్వేనెంబర్ మొత్తం దేవాలయ భూమిగా నమోదు చేయడంతో రైతులకు రిజిస్ట్రేషన్ కాకుండా మరియు రుణాలు తీసుకోకుండా చాలా ఇబ్బంది పడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యను పరిష్కరించాలని అర్జీలు ఇచ్చారు.ఈ విషయం దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేటట్లుగా చూస్తామని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తాహసిల్దార్ నరసింహారావు,మండల డిప్యూటీ తాహసిల్దార్ ప్రభుకుమార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జనార్ధన రావు,వీఆర్వో నన్నే షాహెబ్ , గ్రామ సర్పంచ్ రాజు గ్రామ నాయకులు కిలారు సూర్యనారాయణ, బ్రహ్మం ,గ్రామరైతులు పాల్గొన్నారు.

### పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా అడబాల భాస్కరరావు

## జగ్గంపేట వైస్ చైర్మన్ గా కుర్ర వెంకటరమణ ఎన్నిక

### శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** స్థానిక శ్రీరామ్ నగర్ లోని పోలవరం ఎడమ ప్రధాన కాలువ డివిజన్ నెంబర్ 3 కార్యనిర్వాహక ఇంజనీర్ వారి



కార్యాలయంలో తోట వెంకటాచలం పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎన్నికల నిర్వహించారు. ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఎస్ఇ బి ఏసుబాబు, ఇ ఇ ఎన్ పి రాజేశ్వరరావు పోలవరం డివిజన్ టు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఎత్తిపోతల పథకం నీటి అధ్యక్షులు జగ్గంపేట డా.అడబాల భాస్కరరావు చైర్మన్ పెద్దాపురం అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావు, ప్రత్తిపాడు అధ్యక్షుడు కాకిలేటి వీర్రాజు (బాబ్జి) , తుని చైర్మన్ గా కుర్ర వెంకటరమణ, ఎన్నికల్లో పాల్గొని తోట వెంకటాచలం పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా అడబాల భాస్కరరావును వైస్ చైర్మన్ గా కుర్ర వెంకటరమణ ను ఎన్నుకున్నారు. వీరందరికీ ఎలక్షన్ ఆఫీసర్ నియామక పత్రాలు అందించారు. ఈ ఎన్నికలకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై ఎన్నికల జరుగుతున్న తీరును పరిశీలించి విజయం సాధించిన చైర్మన్ లను వైస్ చైర్మన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పరిమి బాబు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, జీను మణి బాబు, , కందుల బాబ్జి, అడబాల ఆంజనేయులు, యర్రంశెట్టి బాబ్జి, బుర్రి సత్తిబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కాకిలేటి రాయుడు, సర్వసిద్ధి లక్ష్మణరావు, చల్లా రామ్మూర్తి, పాలచర్ల సత్యనారాయణ, త తవటం వీరభద్రరావు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** జిల్లా పోలీసు ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, క్రీడల్లో గెలుపు ఓటములు





ముఖ్యం కాదు అని క్రీడా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలందించాలి అని ఎస్పి విక్రాంత్ పాటిల్ అన్నారు.కాకినాడ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు పరేడ్ మైదానంలో ఆనందోత్సహాల మధ్య ప్రారంభమైన క్రీడా పోటీలు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్స్, ఆర్మ్డ్ రిజర్వ్, హెూంగార్డు సిబ్బంది జట్లుకాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందికి జరగనున్న క్రీడా పోటీలుఈ క్రీడా సంబరాలు ఈరోజు రేపు జరగనున్నాయి.ఈ క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో కుమారి సుష్మిత, ఐపీఎస్ ఏ ఎస్ పి ట్రైనింగ్, అడిషనల్ ఎస్పీ ఎ ఆర్, శ్రీనివాస్ , ఎస్ టి పి ఓ ఎస్ కాకినాడ, పెద్దాపురం, ఇన్స్పెక్టర్ లు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తమ సేవాకు గుర్తింపుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

### ప్రధాని కార్యదర్శిగా జి గౌరీ శంకర్రావు

# నియామకం

**పాడేరు డిసెంబర్ 21సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు



ను ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇటీవల వరద ముంపు ప్రాంతాలలో చింతూరు సబరే నది తీర ప్రాంతాలలో పర్యటించి వారికి సేవలు అందించడం. మరియు అనేకమైన రక్తదాన శిబిరాలు నిర్వహిం చడం సీజనల్ వ్యాధుల పట్ల ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజల్లో అవగాహన కల్పిం చడం యువతీ యువకులలో హెచ్ బి పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారిని గుర్తించి మెరుగైన వైద్య సదుపాయాలను అందించేటట్లు చేయడం అలాగే ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం విద్యార్థిని విద్యార్థులకు మానవతా విలువలు గురించి లైఫ్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు శుభ్రత పరిశు భ్రత గురించి అవగాహన కల్పిస్తున్నారు. కార్యదర్శిగా నిందించడం వలన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ ఐక్య సి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు సీనియర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "మన ఎమ్మెల్యే మా ఊరు" అనే కార్యక్రమం శ్రీకారం చుట్టిన

### పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు డిసెంబర్ 21సూర్య న్యూస్:** పేద ప్రజల పక్షపాతి జగనన్నశనివారం జన హృదయనేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాడేరు మండలం కుజ్జలి పంచాయతీ ఇస్కల గ్రామంలో జగనన్నా జన్మదిన వేడుకలను పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస. విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామస్తులతో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం శాసన సభ్యులు చేతులు మీదుగా 156 కుటుం బాలకు రగ్గులు పంపిణీ చేశారు, జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు నాడు పురస్కరించుకొని ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా మన ఎమ్మెల్యే మా ఊరు అనే కార్యక్రమం శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సం క్షేమానికి పెద్దపీట వేసి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలతో సంతోషాన్ని కలిగించి




ఈరోజు వరకు జగన్ అన్నా కీ పాడేరు నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నప్పటి నుంచి ఈరోజు వరకు వైసీపీ జెండా పాడేరు నియోజకవర్గం లో ఎగెరెస్తున్నమని,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు కాలం లో వారు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలకు మోసం చేశారని, నియోజకవర్గ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్యలు పరిష్కార దిశగా మన ఎమ్మెల్యే మా ఊరు అనే కార్యక్రమం ద్వారానిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, స్థానిక సర్పంచ్ గబ్బడ చిట్టిబాబు, స్థానిక ఎంపీటీసీ కుంతూరు నరసింహ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొరా, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుసా పార్వతమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూరిబాబు, మండలంలో వివిధ పంచాయితీల్లో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**హిందూపురండిసెంబర్ 21సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని కిరికెర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సుమారు 400 మంది అయ్యప్ప భక్తులకు శనివారం మధ్యాహ్నం మరియు సాయంత్రం అన్నదానం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి మాట్లాడతూ వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని అయ్యప్పభక్తులు కుభోజనాలు ఏర్పాట్లు చేయడం ఎంతో ఆనందం గా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం లో యువ నాయకుడు కొటిపి శ్రీనివాస రెడ్డి కోటిపి హనుమంత రెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన

# సేవలు అందించండి

### : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్

**గుంతకల్లు డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించండి. గుంతకల్లు డీఎస్పీ కార్యాలయం తనిఖీ అనంతరం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశం అయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని



అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ సూచించారు. శనివారం ఆయన గుంతకల్లు డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చోరీలకు అడ్డుకట్ట వేస్తూనే ఇదివరకే జరిగిన నేరాలలో రికవరీలు పెంచాలన్నారు. యు.ఐ కేసులు, అనుమానాస్పద మృతుల కేసులకు జాప్యం లేకుండా పరిష్కారం చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను పెంచాలని సూచించారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై పక్కాగా చర్యలుండాలన్నారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన చేయాలన్నారు. గుంతకల్లు పట్టణంలో సిసికెమేరాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. శివారు కిలనీలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఈ సమావేశంలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సబ్ డివిజన్ సి.ఐ లు మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, చిన్నగౌస్ , మహానంది, రాజు, వెంకటేశ్వర్లు, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

### పార్టీని బలోపేతం చేయడమే

# కార్యకర్తల లక్ష్యం కావాలి

### శత జయంతి ఉత్సవాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శ ముప్పాళ్ల నాగేశ్వరరావు

**నంద్యాల టౌన్ డిసెంబర్ 21 సూర్య న్యూస్** సీపీఐ పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర




సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 సంవత్సరం డిసెంబర్ 26న ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిందని, శత వసంత వేడుకలను ఒక పండుగలా గ్రామస్థాయి నుండి నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నప్పుడే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీకి పదవులు, అధికారం ముఖ్యం కాదని, ప్రజలు, ప్రజా సమస్యలే ముఖ్యమన్నారు. తెలంగాణలో భూ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను సేకరించి పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాల అమలుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని, పేదల ఇళ్ల కోసం సచివాలయ వద్ద అర్జీల కార్యక్రమం విజయవంతమైందని, రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో సాధించేవరకు సిపిఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై పార్టీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేయాలని చేయాలని ఆయన పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తామన్న తెలుగుదేశం నాయకుల హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగపూరితమైన కమ్యూనిస్టు పార్టీ చరిత్ర శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో శత జయంతి వారోత్సవాలు పార్టీ శాఖలున్న ప్రతి చోట పార్టీ పతాకావిష్కరణ నిర్వహించి, ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె. రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనంజయుడు,జిల్లా సమితి సభ్యులు ప్రభాకర్, శివయ్య, హరినాథ్, సామేలు, సంజీవులు, సుబ్బారెడ్డి, సోమన్న, శ్రీనివాసులు, ప్రతాప్, వెంకట్ శివుడు, భార్గవ్, బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, షమీం బేగం, రజిత, గోస్పాడు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ ఏక సభ్య కమిషన్ నియమించబడింది

### జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు డిసెంబర్ 21సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించుటకు ఏకసభ్య కమిషన్ నియమించబడింది జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కమిషన్ సభ్యులుగా విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా ను జిఓ.ఎంఎస్.నె%శీ%:86 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ (సి వి) తేదీ:15.11.2024 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందిని తెలిపారు . గౌరవ భారత సుప్రీంకోర్టు పంజాబ్ రాష్ట్రం మరియు దేవేంద్ర సింగ్ మరియు ఇతరులు సివిల్ అప్పీల్ నెంబర్



నె%శీ.2317/2011 తే%.01.08.2024 తీర్పును అనుసరించి ఈ ఏకసభ్యా కమిషన్ను నియమించిందిని తెలిపారు.ఈ ఏక సభ్య కమిషన్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి, వ్యక్తులు, సంఘాలు, సంస్థల నుండి మెమొరాండం లేదా వినతి పత్రాలను స్వీకరించి పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుందిని పేర్కొన్నారు. కింద ఇచ్చిన రెండు అంశాలు పై కమిటీ పరిశీలిస్తుందిని తెలిపారు.ఏ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విద్యాసంస్థల్లో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గాల ప్రాతినిధ్యం, ప్రావీణ్యం పై పరిశీలించుట.%దీ%. షెడ్యూల్డ్ కులాలలోని వివిధ ఉపవర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా పరంగా ఉన్న వెనుకబాటు పాటు ను పరిశీలన చేస్తుంది. కమిషన్కు నివేదించే వ్యక్తులు లేదా సంస్థలు తమ మెమొరాండం , వినతి పత్రాలను, పై రెండు అంశాలకు సంబంధించిన వాస్తవాలను తగు ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలని సూచించారు. పై అంశాలకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు సంబంధిత ఇతర పత్రాలు తగు పరిశీల చేసి ధృవీకరించి కమిషన్ కార్యాలయంలో పని దినముల నందు ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.30 లోపు రసీదు పొంది సమర్పించవచ్చు లేదా ఈ క్రింది తెలిపిన చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా జనవరి 9 – 2025 లోగా పంపవచ్చుని పేర్కొన్నారు. తరువాత పంపించినటువంటి ధృవీకరణ పత్రాలు స్వీకరించబడవుని తెలిపారు.ఏక సత్య కమిషన్ చిరునామా : డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్, ఫస్ట్ ఫ్లోర్, కోనేరు లక్ష్మయ్య స్ట్రీట్, మొగల్ రాజుపేట, విజయవాడ ఆంధ్ర ప్రదేశ్, 520010 మరియు మెయిల్ అడ్రస్ omcscsubclassification@gmail.comఈ ధ్రువీకరణ పత్రాలు సమర్పించుటకు ఎటువంటి టి ఏ/డిఏ లు చెల్లించబడవుని తెలిపారు.

## కాకినాడ లో తనిష్క్ జ్యువెలరీ స్టోర్
# పునః ప్రారంభం

**ప్రతి కొనుగోలు పై ఉచిత బంగారు నాణెం**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 21సూర్య న్యూస్** భారత దేశపు అతిపెద్ద జ్యువెలరీ తనిష్క్ కాకినాడలో భారీ స్టోర్ ను సౌత్ రీజినల్ బిజినెస్ హెడ్ అజయ్ ద్వివేది శుక్రవారం




ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కువ మంది అభి మానించే జ్యువెలరీ బ్రాండ్ గా పేరందిన తనిష్క్ స్టోర్ ను కాకినాడలో పునః ప్రారం భించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ స్టోర్ నందు అద్భుతమైన బంగారం డైమండ్స్ ఆవరణలో ప్రదర్శన ఉత్కంఠ భరితమైన సాలి టైర్లు శక్తివంతమైన రత్నాలు ప్రత్యేకమైన పండుగ కలెక్షన్లు ప్రతి విధమైన డైమండ్ విడిభాగాలు ఉన్నాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా బ్రాండ్ వదులుకోలేనట్టి ఆఫర్ ను అందిస్తోందని ఇందులో ప్రతి కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం పొందవచ్చు ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుండి 22 వరకు ఉంటుందన్నారు. దాదాపు 6750 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ స్టోర్ అబ్బురపరిచే సాదా బంగారం, అద్భుతమైన వజ్రాలు,కుందన్ పోల్కీ వంటి ప్రతిష్టాత్మక తనిష్క్ ఆభరణాల డిజైన్ల యొక్క విస్తృతమైన ఎంపికను అందిస్తుంది. ఈ స్టోర్ సగర్వంగా తనిష్క్ ఇటీవల విడుదల చేసిన వివా ఎక్స్ తరుణ్ తహిలాని రెండవ ఎడిషన్ కలెక్షన్ను ప్రదర్శిస్తుంది. ఇది రెండు థీమ్ ల ద్వారా ప్రేరణ పొందింది. ఫూల్ చాదర్ ,డ్రేప్ స్టోర్ లో అలాగే దేవతా రూపాలచే పండుగ కలెక్షన్ ఆర్నా కూడా అందుబాటులో ఉంటుంది. ఆధునిక తేలికపాటి ఆభరణాల శ్రేణి స్ట్రింగ్ ఇట్ కూడా లభిస్తాయి. ఇంకా హిందూ వివాహానికి సంబంధించిన పవిత్ర అంశాల నుండి ప్రేరణ పొందిందిన డోర్ అనే ప్రత్యేకమైన మంగళసూత్రాలు అందుబాటులో ఉన్నాయి. పురుషుల కోసం ప్రత్యేకమైన ఆభరణాలు అందిస్తుంది. తనిష్క్ యొక్క అంకితమైన వివాహ ఆభరణాల సబ్ బ్రాండ్ అయినా రేవా నుండి అద్భుతమైన ఆభరణాలతో పాటు ఆవీర్ ను భారతదేశం అంతటా వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఫ్యాషన్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రివా సూక్ష్మంగా రూపొందించబడింది వివాహ షాపింగ్ కోసం ఏకీకృత కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో... గణిత దినోత్సవం
# విజయవంతం

**ఆలోచింపజేసిన చిన్నారుల ప్రదర్శనలు**

**ఆసక్తిగా కలిగించిన విద్యార్థుల వివరణ**

**చర్ల డిసెంబర్ 21 సూర్య న్యూస్:** జిల్లాలో 'గురుదేవ్" పాఠశాల అన్ని రంగాల్లో ముందుంటుందని అనడానికి వారు చేసే ప్రతి ఈవెంట్ ఆ విద్యాలయాన్ని








దేదీప్యమానంగా దినదినాభివృద్ధి చేస్తోంది. 365 రోజుల్లో మహిళా దినోత్సవమైనా... గణిత దినోత్స వమైనా సరే అది పూసగుచ్చినట్టు అందరినీ ఆకర్షింపజేసేలా... అందరి మదిలో చెరగని ముద్ర వేసుకుం టుందని చెప్పవచ్చు. ప్రతి డిసెంబరు 22వ తేదీన గణిత దినోత్సవం సందర్భంగా ముందస్తుగా "గురుదేవ్" విద్యాలయంలో శనివారంగణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆద్యులైన శ్రీ శ్రీనివాస రామానుజం గారి చిత్రపటానికి గణిత ఉపాధ్యాయ బృందం పుష్పాలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు సుమారు 350 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని, గణితం లో విభిన్న అంశాలకు సంబంధించిన ప్రాజెక్టు లను తయారు చేసుకుని వచ్చి , స్టాల్స్ ఏర్పాటు చేసుకుని , ఈ స్టాల్స్ ని చూడడానికి వచ్చిన విద్యార్థినీవిద్యార్థులకు చక్కగా తమదైన శైలిలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహింపజేసిన గణిత ఉపాధ్యాయులు బి.మేఘన, పి. స్వాతి, నాగేంద్రమ్మ, భార్గవి, ఇందిర మరియు మౌనిక గార్ల ను , ప్రాజెక్టు ల రూపకల్పన లో చక్కని ప్రతిభ కనబరిచి, ఎంతో ఓర్పు తో స్టాల్స్ చూడడానికి వచ్చిన ప్రతి విద్యార్థి కీ వివరిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరినీ అభినందించారు. గణితం మన జీవన గమనం లో చాలా ఉపయోగకరమని ,ప్రతి విద్యార్థి గణితాన్ని ఇష్టం గా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం గణిత ఉపాధ్యాయురాలు( హెచ్ .ఓ.డి) బి మేఘన మాట్లాడుతూ.. సంఖ్యామానంలో అత్యంత కీలకమైన సున్నా ఆవిష్కరణ ప్రపంచ గణిత శాస్త్రానికి భారతీయుల అద్భుత కానుక అన్నారు. గణితం అభివృద్ధిలో ప్రపంచ వ్యాప్తంగా భారతీయుల పాత్ర ఎంతో ఉందన్నారు. సంఖ్యామానానికి పట్టుగొమ్మ అయిన సున్నా (0) ఆవిష్కరణే దీనికి నిదర్శనమన్నారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ గొప్ప గణిత శాస్త్రవేత్తగా పేరు గడించారు. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావుల్లో ఒకరని తెలిపారు. రామానుజన్ గణిత శాస్త్ర మేధో సంపత్తి అద్భుతమైందని పేర్కొన్నారు. 13 ఏళ్ల నాటికే సొంతంగా సిద్ధాంతాలు రూపొందించడం ప్రారంభించారని తెలిపారు. గణితంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా రామానుజన్ పుట్టిన రోజును (135వ జయంతి జాతీయ గణిత శాస్త్ర దినంగా పాటిస్తున్నామని వివరించారు. గణితంపై ఆసక్తితో అత్యున్నత పరిశోధనల కోసం 1914 మార్చి 17న రామానుజన్ ఇంగ్లాండ్ కు చేరుకొని పరిశోధనలకు ఉపక్రమించారని పేర్కొన్నారు. నిరంతర శ్రమతో 32 పరిశోధనా పత్రాలు సమర్పించారన్నారు. అక్కడి ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రామానుజన్ అనారోగ్యం పాలయ్యారు. రామానుజన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 1919 మార్చిలో స్వదేశానికి తిరిగి వచ్చారన్నారు. 1920 ఏప్రిల్ 26న ఆయన కన్నుమూశారు. శుద్ధ గణితంలో "నెంబర్ థియరీ'లోని రామానుజన్ పరిశోధనలు, స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనల వంటి ఆధునిక విషయాల్లో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రామానుజన్ చివరి దశలో "మ్యాక్ తీటా ఫంక్షన్స్"పై చేసిన పరిశోధనలు ప్రసిద్ధమయ్యాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టూ డైమన్షన్, త్రీ డైమన్షన్, ప్రాబబులిటీ, లాస్ ఆఫ్, లాగరిథం, బార్ గ్రాఫ్ చేసి చూపించారు. 1వ తరగతి చిన్న పిల్లలకు నెంబర్స్ ముందు, తర్వాత నెంబర్లు, షేప్స్ మల్టీపుల్స్ తదితర ఆకారాలు చిన్న పిల్లలు చాలా చక్కగా సహనంగా ప్రదర్శించడం, వాటి గురించి వివరించడం అందరిలో ఆసక్తి రేకెత్తించిందన్నారు. ఇందుకు సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు, తోటి ఏడుగురు గణిత ఉపాధ్యాయులతో పాటు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యా యులు , ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా సాగేందుకు సూచనలు, సలహాలు ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు హెచ్ జీవీ. గిరి, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం సుబ్రహ్మ ణ్యం, శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం... వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి**

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 21 సూర్య న్యూస్** దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల,








మత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కేక్ కట్ చేశారు అనంతరం పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదిన వేడుకలను ప్రజలు జరుపుకుంటున్నారన్నారు జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందించారన్నారు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల మోసపోయారని . అదేవిధంగా పింఛన్ల తప్ప ఆరు నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న పింఛన్లని తొలగిస్తూ పేద ప్రజల కడుపు కొడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధగనన్న ఉన్నారని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సామన్యకర్త ఎం వీరాంజనేయులు సర్పంచ్ ఏ. పార్వతి , జెడ్పిటిసి భాస్కర్ , మండల కన్వీనర్ నరేష్ , మండల నాయకులు పూల నారాయణస్వామి , అమ్మవారిపేట రంగా , లక్ష్మీనారాయణ , చికెన్ నారాయణస్వామి , పురుషోత్తం, మడకశిర చంద్రమోహన్, పూల రంగా, బైపరెడ్డి ,పూల రవి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జిని
# నియమించాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి**

**పత్తికొండ డిసెంబర్ 21 సూర్య న్యూస్** పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి కోరారు.



శనివారం కర్నూలు పట్టణంలోని రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ కె. మన్మథరావు, జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి.కబర్ధి లకు పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామితో పాటు న్యాయవాదులు పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కు రెగ్యులర్ జడ్జి ని నియమించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి ప్రమోషన్ పై చిత్తూరు జిల్లాకు వెళ్లారని తెలిపారు. అందువల్ల పది రోజుల నుండి జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జి లేకపోవడంతో న్యాయవాదులు మరియు కక్షిదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్, సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు, ఏపీజీ నరసింహయ్య, న్యాయవాదులు బాలభాష, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి





**హొళగుంద డిసెంబర్ 21సూర్య న్యూస్:** మండలంలోని మార్లమడికి గ్రామ ప్రజల కోసం స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు రెవెన్యూ సదస్సులో తహసిల్దారు సతీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని మార్లమడికి గ్రామంలో సర్పంచ్ యంకప్ప మరియు వీఆర్వో సురాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామస్తులు కలప్ప, డీలర్ భాస్కర్ తదితరులు గ్రామానికి స్మశాన వాటిక లేదంటే అందుకోసం రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం భూ సమస్యలకు సంబంధించి 13 అర్జీలు అందాయని వీఆర్వో సురాంజనేయులు అన్నారు. వాటిని పరిశీలించి సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రెవెన్యూ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది , దేవదాయశాఖ అధికారి నరేంద్ర,ఫారెస్ట్ అధికారి మధు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేట 1600 మైలురాయి దాటిన పార్టీ సభ్యత్వాలు

**తాళ్ళపూడి డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** జిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ లో ఉన్న తాళ్ళపూడి మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో అక్షరాల 1600 పార్టీ సభ్యత్వాల మైలురాయి అధిగమించాం అని ఇదొక పెద్ద సంచలనం అని టీడీపీ సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించిన టీడీపీ యువ గళానికి అదే విధంగా గ్రామ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, టీడీపీ అభిమానులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అని మీరంతా మాకు సహకరిస్తూ మమ్మల్ని ఆదరిస్తున్న గ్రామ ప్రజలకు మేము ఎప్పుడు రుణపడి ఉండటమే కాదు సదా మీ సేవలో ఉంటామని తెలియజేసుకుంటు మీకు మన ప్రభుత్వం ద్వారా ఏ పథకాలు గాని , ఏ సంక్షేమ పథకాలు గాని మీకు అందేలే మీకు ఎల్లప్పుడూ సహకరిస్తూ, అందుబాటులో ఉంటామని తెలియజేసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి టీడీపీని మరింత బలోపేతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని టీడీపీ యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్రకుమార్ తెలిపారు .

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పై
# అవగాహన సదస్సు

**పాడేరు డిసెంబర్ 21సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జి మాడుగుల మండలంలో శనివారం ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా



శాఖ కార్యవర్గం వైస్ చైర్మన్ గంగరాజు, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు, కోఆర్డినేటర్ లోహితస్, సభ్యులు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపాధ్యాయులు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీ పై అవగాహన కలిగి సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ అధ్యక్షులు, సంయుక్త కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆదేశాల మేరకు అన్ని శాఖల వారీగా ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంనిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాలి భాగస్తులు కావాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాలు విరాళాలు విరివిగా అందించాలని కోరారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సభ్యత్వ నమోదుకు విరాళాల దాతలుగా ముందుకు రావాలని కోరారు. అలాగే విద్యార్థినిలతో సమావేశమై వ్యక్తిగత పరిశుభ్రత భవిష్యత్ కార్యాచరణ ఆరోగ్య భద్రత ఆశయ సాధన సమాజం పై అవగాహన సమాజంలో దుష్ప్రభావాలను లోను కాకుండా ఉండేందుకు మనో ధైర్యాన్ని నింపే విధంగా పలు అవగాహన సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పలు ఆరోగ్య సమస్యలు వినికిడి, కంటి సమస్యలు మరుగుజ్జు తదితర సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. జి మాడుగుల మండలం, కస్తూరిబాయి గాంధీ పాఠశాల, మినీ గురుకులం బంధ వీధి ఆశ్రమ బాలికల పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ ,ఎం జె పి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సవితమ్మ

**పాఠశాలలోవిద్య ,ఆరోగ్యం ,ప రిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్న మంత్రి సవితమ్మ**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నంలోని







ఎం జి పి బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ,ఈ సందర్భంగా హాస్టల్ అంత కలియ తిరిగారు. అన్ని గదులను బాత్ రూమ్ లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను కలిసి ఉపాధ్యాయులు భోదిస్తున్న తీరును ,హాస్టల్ లోని భోజన సదుపాయం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా, చదువు బాగా చెపుతున్నార అని విద్యార్థులు ను అడిగి తెలుసుకున్న మంత్రి సవితమ్మ, అనంతరం పాఠశాల సిబ్బంది తో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని హాస్టల్ ని పరిశు భ్రంగా ఉంచాలని తెలియచేసిన మంత్రి సవిత హాస్టల్ లో దోమల బెడద ఎక్కువ ఉందని విద్యార్థులు తెలియచేయగ ప్రతి రోజు అన్ని హాస్టల్ లోను పాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సవితమ్మ,అనంతరం బుక్కపట్నం లోని బీసీ బాలికల హాస్టల్ ను తనిఖీ చేసిన మంత్రి సవితమ్మ,ఈ సందర్భంగా హాస్టల్లోని గదిలో అపరిశు భ్రంగా ఉండడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి హాస్టల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలి ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్ కు తెలియజేసిన మంత్రి సవితమ్మ ,ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం తలనొప్పి వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలని హాస్టల్లోకి ఎట్టి పరిస్థితులోను బయట ఆహారాన్ని అనుమతించొద్దు అన్నారు .అనంతరం స్టాక్ రికార్డులను పరిశీలించిన మంత్రి సవితమ్మ గారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం**

**వైఎస్సార్సీపీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి**

**తుగ్గలి డిసెంబర్21సూర్య న్యూస్** దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల, మత,పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను



అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తుగ్గలి శ్రీనివాసరెడ్డి అన్నారు. తుగ్గలి మండల కేంద్రంలోని దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ప్రతాపరెడ్డి తనయుడు చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసిన అనంతరం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదిన వేడుకలను ప్రజలు జరుపుకుంటున్నారన్నారు. జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల మోసపోయారని .అదే విధంగా పింఛన్ల తప్ప ఆరు నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేశారన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న పింఛన్లని తొలగిస్తూ పేద ప్రజల కడుపు కొడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.జగనన్న చేసిన సంక్షేమం,అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, రాతన మోహన్ రెడ్డి,ఉమా మహేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీ,మాజీ సర్పంచులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులకు బీమా పథకం గడువు పొడిగింపు

**మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

**హొళగుంద డిసెంబర్ 21 సూర్య న్యూస్:** ఫసల్ బీమా ప్రీమియం చెల్లించుటకు వాతావరణ శాఖాధికార బీమా, ప్రధానమంత్రి ఫసల్ భీమా డిసెంబర్ 31వ తేదీ వరకు గడువును పొడగించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమాకు ప్రీమియం చెల్లించుట వారి పంటకు ఈనెల 31వ తారీకు చివరి తేదీగా ఉందని రైతులకు వివరించారు. రబీ 2024వ సంవత్సరంలో పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వేరుశనగ ,వరి, కంది, పంటల ,నాశించు వివిధ చీడపీడల నివారణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా రబీ 2024 సంవత్సరంలో పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారి విరుపాక్షి,ఎంపీఈవో నరసింహులు , వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**పెద్దకడబూర్ డిసెంబర్ 21 సూర్య న్యూస్** మండలంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు



ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా యువనేత వై ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహాదారుడు పురుషోత్తం రెడ్డి , మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు



లర్పించి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్య ంలో కేక్ కట్ చేసి , విషెస్ తెలుపుతూ సంబరాలు జరుపుకు న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలందరికీ మరి ఎన్నో పథకాలు అందించాడని రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోనూ ఒక మంచి ఉద్దేశంతో అనేక పథకాలను ప్రవేశపెట్టిన జననేత మన జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవచ్చు . మంత్రాలయంలో నాలుగో సారి కూడా ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి ని గెలిపించారంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నెన్నో జరుపుకోవాలని ఎందుకంటే ఇలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రం అన్ని విధాలుగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీల కోసం ప్రత్యేకంగా చొరవ చూపి ఎవరు ఊహించని పదవులు ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన ఘనత మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మంచి కూడా మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తాడనే నమ్మకం పెద్దకడబూరు మండలంలో మోత మోగుతుందని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మయ్య, సర్పంచ్ లక్ష్మన్న, జడ్పిటిసి జాముక్కయ్య, రవిచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రఘురాం, రంగముని, అల్లాయ ,ముక్రన్న , చిన్న కడబూర్ సర్పంచ్ లక్ష్మన్న ,ఆర్లప్ప, ఎంపీటీసీ ఎల్లప్ప, ఎంపిటిసి ఇర్ఫాన్ , ఈడిగ సత్యనారాయణ గౌడ్, విజయ్ కుమార్, బీసీ లక్ష్మన్న , కల్లుకుంట గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, మండల నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ ఘనంగా వేడుకలు

**రాయదుర్గం డిసెంబర్ 21సూర్య న్యూస్**

జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, శనివారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం, ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపటి ఆదివారం నా శ్రీనివాస్ రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవముగా శనివారం ఘనంగా నిర్వహించారు, ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, శ్రీనివాసరావు, యమ్.రామకృష్ణ వృక్ష శాస్త్ర అధ్యాపకులు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ రఘురామ్మూర్తి మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ గొప్ప గణిత శాస్త్ర అతిపిన్న వయసులోనే ప్రపంచ స్థాయికి ఎదిగిన గణిత శాస్త్రవేత్త అని విద్యార్థులు గణితంలో ప్రావీణ్యతను సాధించాలన్నారు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, గణిత మేధావి, అద్భుత ప్రజ్ఞావంతుడూ శ్రీనివాస జయంతిని మనం జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని ఒక వ్యక్తి గురించి మనమందరము స్మరించుకుంటున్నామంటే ఆయన గణితంలో చేసిన కృషి కారణమని ఒక మనిషి రొటీన్ కు భిన్నంగా వినూత్నంగా ఒక పని చేసినప్పుడు పదిమందిని ఆకర్షించగలుగుతారని అలాంటివారిని సమాజం కలకాలం గుర్తించుకుంటుందని ఈరోజు గణితంలో భారతదేశం పురాణ భాండాగారమని ఒకప్పుడు ఆర్యభట్ట ఖగోళ శాస్త్రంలో ప్రపంచానికి దిక్సూచి అయినారని, ఆది శంకరాచార్య శ్రీనివాస రామానుజన్ 32 సంవత్సరాలే జీవించినా, మహోన్నతులైనారని, ప్రపంచాన్ని ప్రభావితం చేశారని ఎంతకాలం జీవించామన్నది కాదు ప్రధానం ఎంత గొప్పగా





బ్రతికామన్నదే ప్రధానమని వారివి స్ఫూర్తివంతమైన జీవితాలని వారు సూచించిన వాటిని మనం అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ,ఈ సృష్టిలో 64 లక్షల జీవరాసుల్లో మనిషి ఒక ప్రాణి అని గణితాన్ని మనిషి తనకు అనుకూలంగా మలుచుకొని తన ఎదుగుదలకు గణితాన్ని ఉపయోగించుకొని ఎన్నో సాధించగలిగాడని, సనాతన ధర్మంలో నవగ్రహాల కాలానికి సంబంధించిన లెక్కలు ఉన్నాయని, ప్రస్తుతం నాసాలో కూడా మన క్యాలెండర్ ఉండడం అనేది భారతీయుల గణిత శాస్త్ర మేధస్సుకి తార్కాణమని అన్నాడు, ప్రపంచానికి చదరంగాన్ని సున్నాను అందించిన ఘనత భారతీయులదేనని గణితంపై భారతీయులకు ఉన్నంత పట్టు ప్రపంచంలో మరెవరికి లేదని పేర్కొన్నారు, పాఠశాలలు జూనియర్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను అందజేశారు, విద్యార్థిని విద్యార్థులు ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు,ఇదే సందర్భంలో గౌరవ శాసనసభ్యులు తృతీయ సంవత్సరపు విద్యార్థిని విద్యార్థుల లాంగ్ టర్మ్ ఇంటర్న్షిప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు కళాశాలపూర్వ అధ్యాపకుడు రామకృష్ణను ఘనంగా సన్మానించారు.కళాశాల సీనియర్ గణితశాస్త్ర అధ్యాపకులు గురుమూర్తి, ఎన్సిసి, సీటిఓ, కిరణ్, అధ్యాపకులు ఫరీసా, బాబు,విజయ్ కుమార్, ప్రసాద్,దేవదాస్ సునీల్ కన్నా, వినోద్, మల్లికార్జున, లీలావతి, నాగమణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ కోదండరాములు,నాగప్ప ఎన్సిసి క్యాడేట్లు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 21 సూర్య న్యూస్** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టిన రోజు వేడుకలు శనివారం




ఘనంగా జరిగాయి. నాయకులు కార్యకర్తలు మధ్య హిందూపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ జగనన్న నా ఎస్సీ ,ఎస్సీ ,బీసీ, మైనార్టీ అంటూ పేద ప్రజలను గుండెల్లో పెట్టుకుని ప్రజా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను అందించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందించారని ప్రస్తుతం ప్రజా సంక్షేమ పథకాలను తీరుగార్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మరల మంచి రోజులు రావాలంటే జగనన్న సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ ఎంపీపీ లు, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, సర్పంచులు ,చివాలయ కన్వీనర్లు ,హిందూపురం పట్టణంకౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలానికి చెందిన కల్పనాదేవికి డాక్టరేట్

**మహబూబాబాద్ డిసెంబర్ 21 సూర్య న్యూస్:** కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధక విద్యార్థిని గంగావత్.కల్పనా దేవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ





అధికారి డాక్టర్ కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం తెలిపారు.డాక్టర్ జి.కల్పనా దేవి "డెవలప్ మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కంటయినింగ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇనమేటరీ యాక్టివిటీ" అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఎ.సారంగపాణి పర్యవేక్షణలో పిఎచ్ డి పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన డాక్టర్ జి. కల్పనా దేవి ని తల్లిదండ్రులు గంగావత్ కాంతి ,నాగ్యానాయక్ కష్టపడి స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రభుత్వ స్కూల్స్,కాలేజిల్లో చదివించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన కల్పనా దేవి ని పలువురు బోధనా,బోధనే తర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు అభినందించారు.

## ఘనంగా చైర్మన్ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో

# జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 21 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారంమునిసిపల్ చైర్మన్ బాలరామి రెడ్డిఆధ్వర్యంలో ఘనంగా




నిర్వహించారు. హిందూపురం పట్టణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు, హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డి ఆధ్వర్యంలో తన స్వగృహ ఆవరణంలో వేడుకలును ఘనంగా నిర్వహించారు ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జగన్ మోహన్ రెడ్డి అన్నారు, ఇంటి వద్దకే వైద్య సేవలు అందించి ఆరోగ్య ప్రదాతగా నిలిచాడన్నారు.నాడు నేడుతో పాఠశాల ల ముఖ చిత్రం మార్చిన మహా నేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రవీంద్రుడు ,బెస్త లక్ష్మీనారాయణ ,బాల యేసు విద్యాసంస్థల అధ్యాపకులు అశ్వత్ నారాయణ, శివరాం రెడ్డి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**చిలమత్తూర్ (రూరల్) డిసెంబర్ 21 సూర్య న్యూస్.** మండల పరిధిలోని బస్టాండ్ ఆవరణంలో దివంగతనేత మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి జై జగన్ జై జై జగన్ అనే నినాదాలతో అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఎంపీటీసీ సభ్యులు రఘు నాథరెడ్డి మాట్లాడుతూ తిరుగులేని నాయకుడు పోరాటానికి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి పేదల పాలిటపెన్నిధి అలుపెరుగనీ నాయకుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలుపు వైపు తీసుకువెళ్లే విధంగా పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని కష్టపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ విభాగం ప్రధాన కార్యదర్శి కోటి మీద సురేష్ రెడ్డి సుధీర్ రెడ్డి నవీన్ ఎంపీటీసీ సభ్యులు రఘునాథరెడ్డి రామకృష్ణారెడ్డి ఎంపీటీసీ సభ్యులు షాకీర్, నవీన్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, పాతచామలపల్లి గంగిరెడ్డి, నాగే నాయక్, నైముల్లా, షమీ, శామీర్, శ్రీకాంత్, మద్దిపి లక్ష్మీనారాయణ, సాహితి, లోషిత్ అభి, తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పుట్టినరోజు వేడుక లో బోగోలు నాయకులు

**కావలి /బోగోలు డిసెంబర్ 21 సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక బోగోలు వైయస్సార్సీపి కార్యాలయంలో మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో శనివారం ఉదయం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కటింగ్ చేయించారు. కార్యకర్తలకు నాయకులకు కేకును తినిపించారు. వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ కలిసి హ్యాపీ బర్త్ డే టూ జగనన్న అంటూ అందరూ నినదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించారని, మహిళల పురోగతికి కృషి చేసారని అన్నారు. జగన్ మనసున్న లీడర్ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దేవుడి ఆశీస్సులు పుష్కలంగా జగనన్నపై ఉండాలని అయన ఆకాంక్షించారు. ప్రతి మహిళను లక్షాధికార్ని చేస్తానని దివంగత నేత డా వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తండ్రి బాటలో జగనన్న కృషి చేసారని తెలిపారు. ప్రశ్నిస్తున్న మీడియాపై సోషల్ మీడియా పై



జగన్మోహన్ రెడ్డి పేరు ఎత్తకుండా చేయాలనే సంకల్పంతో ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఆటంకాలుకి గురిచేసిన వైఎస్ఆర్సిపి నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలు జగనన్న అభిమానులు అదరరు బెదరని తెలిపారు . ఇలాగే వైఎస్ఆర్సిపి నాయకులు పై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటే ప్రజలు తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. బోగోలు మండలం కన్వీనర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళల పురోగతికి జగనన్న కృషిచేస్తారని, ఇందుకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, తప్పకుండ ఉంటాయని ఆయన అన్నారు. అలాగే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువు చేసిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయకపోగా సూపర్ శిక్షలు అనే పథకాన్ని అమలు చేసిందని అన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరు మార్చి అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు అమలు చేయకపోగా ప్రజలపై అనేక భారం వేస్తూ ప్రజలను సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందే విధంగా వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తో కలిసి ప్రధాన కోడలిలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్సార్ అంటూ కొనసాగించాలి వైఎస్ఆర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు జెడ్పిటిసి కీర్తన ఎంపీపీ మేకల సుజాత మేకల శ్రీనివాసులు సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య, నవాజ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన భక్తులకు..

# అన్నదాన వితరణ

**హిందూపురం డిసెంబర్ 21సూర్య న్యూస్** స్థానిక బెంగళూర్ రోడ్డు లోని అయయప్పస్వామి దేవాలయం లో శనివారం వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మాజీ



ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా. హిందూపూర్ ,విద్యానగర్,వైఎస్ఆర్సీపీ మైనారిటీ యువ నాయకులు జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన వితరణ గావించడం జరిగింది.ఈ సందర్భంగా జుబెర్ మాట్లాడుతూ అయయప్పస్వామి దీవెనలు ఆశీర్వాదాలు,ఎల్లపుడూ జగన్ మోహన్ రెడ్డి పై ఉండాలని ఆ దేవుణ్ణి వేడుకున్నారు .ఈ కార్యక్రమ లో జుబేర్ అహ్మద్,బాల గురు, స్వామి,ఠాగూర్ గురు స్వామి,లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, లేపాక్షి అంజిన రెడ్డి,లక్ష్మి నారాయణ, శ్రీరాములు,ముత్యాలిసుభాన్,సుహైల్,అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు,ఆటో సంజీవ,రామంజి, హనుమంతు, మరియు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# మండల డీలర్లు సమావేశం

**దుత్తలూరు డిసెంబర్ 21సూర్య న్యూస్** మండల పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుందు శనివారం మండలంలోని డీలర్లకు మరియు ఎంపీడీవో కార్యాలయ



సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ, ప్రతి నెలా రేషన్ సరుకులు సక్రమంగా అనుకూల సమయానికి పంపిణీ చేయాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా చూడాలని అన్నారు. రానున్న పండుగ సీజన్ లో ఎవరు కూడా నిర్లక్ష్య వైఖరి వహించకూడదని, ముందు జాగ్రత్తగా ఉదయాన్నే 6 లేదా 7గంటల నుంచే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని , ప్రతి నెలా 1వ తేది నుంచి 10,11,12 తేదీల్లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇలా చేయడం వలన పండుగ రోజుల్లో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, మండల డీలర్లు, మరియు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యోగులు ఒత్తిడి లేకుండా, మానసిక ప్రశాంతతో

# వృత్తిలో పనిచేయాలి

**ఫిజియోథెరపిస్ట్ రమేష్**

**గోపాలపురం డిసెంబర్ 21 సూర్య న్యూస్:** మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంత తోనే వృత్తిలో అంకితభావంతో పనిచేయగలమని నిజాం ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్



సైన్సెస్(నిజామ్స్) ఫిజియోథెరపిస్ట్ వి. రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసిల్దార్ కార్యాలయము నందు ఆ రెవెన్యూ శాఖ పరిధిలోని ఉద్యోగులందరికీ ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి అవగాహన సదస్సు తహసిల్దార్ కే. అజయ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ రమేష్ మాట్లాడుతూ కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో విధి నిర్వహణలో అనేక ఒత్తిడిలు ప్రశాంతంగా ఎదుర్కోవాలని అన్నారు. పని ఒత్తిడి ప్రభావం మన ఆలోచనలు, నాడీ వ్యవస్థ, మీద పడి రుగ్మతలు కలిగిస్తాయి. తద్వారా ఇతర అవయవాలపై వాటి ప్రభావం అనారోగ్యానికి గురిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రాణాయామం యోగ తోపాటు, మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు శారీరక ఎక్సర్సైజ్ చేయటం వల్ల మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం కొన్ని రకాల శారీరక బలహీనతల నివారణకు అవసరమైన తెరఫీ కిట్ ద్వారా మరికొన్ని రకాలైన సులువైన ఎక్సర్ సైజులు చేస్తూ, పని ఒత్తిడి తగ్గించుకోవచ్చునని, మానసిక ఉల్లాసంగా ఉండేందుకు ఉద్యోగుల చేత ఎక్సర్సైజ్ చేయించారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన తెరఫీ కిట్ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సంఘం అధ్యక్షుడు ఎస్కే ఖాసీం, శ్రీనివాస్, లక్ష్మి, భాషా, ఖాదర్ వలి, ఉద్యోగులు పాల్గొన్నారు.

### వైయస్ జగన్మోహన్ రెడ్డి.అభివృద్ధి సంక్షేమ ప్రదాత

# మాజీ హెూమ్ మినిస్టర్ తానేటి

**గోపాలపురం డిసెంబర్ 21 సూర్యన్యూస్:** అభివృద్ధి సంక్షేమ ప్రదాత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ హెూమ్ మినిస్టర్ తానేటి వనిత అన్నారు. శనివారం వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో మాజీ మినిస్టర్ తానేటి వనిత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కేక్ కటింగ్ చేశారు. మాజీ హెూం మినిస్టర్ తానేటి వనిత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి, సంక్షేమం పేరుతో.నవరత్నాలలో విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ ,రైతుభరోసా,చేయూత, అమ్మఒడి,వాహనమిత్ర లబ్ధిదారులకు ఐదేళ్ల ప్రభుత్వంలో నవరత్నాల రూపంలో జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలు అందించారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కావస్తున్న సూపర్ సిక్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి, ఇచ్చిన మాట మర్చిపోయారు అని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కాలయాపనచేస్తుందనివిమర్శించారు.అనంతరం, జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని మాజీ సొసైటీ అధ్యక్షుడు కూసం రామ్మోహన్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో సుమారు వందమందికి చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు , పాల్గొన్నారు.

# వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ జన్మదినోత్సవం

**పెనుకొండ డిసెంబర్ 21 సూర్య న్యూస్** కోర్టు ప్రాంగణమునందు న్యాయవాదుల విశ్రాంతి భవనము నందు శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినాన్ని వైయస్ఆర్సీపీ లీగల్ సెల్ సభ్యులు ఘనంగా నిర్వహించారు, కేక్ కోసి జగన్కు శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ కేక్ పంచి పెట్టారు, ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి నాగరాజు, మాట్లాడుతూ యువ న్యాయవాదులకు నెలకు 5 వేల రూపాయలు అందించడమే కాక 100 కోట్లు న్యాయాదుల



సంక్షేమ ట్రస్ట్ కు ఇవ్వడం దేశంలో ఎక్కడ ఇవ్వని సంక్షేమం మన ఏపీ లో ఇవ్వడం ఒక్క జగన్ కే సాధ్యం అని అభినందనలు తెలిపారు, జగన్ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని రాబోయే కాలం లో మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యి బడుగుబలహీన ర్గాలు కు అండగా ఉండాలని కాంక్షించారు,ఈ వేడుకలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ సంయుక్త కార్యదర్శి నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, లీగల్ సెల్ టీమ్ జావేద్, నాగిరెడ్డి, బాలాజీ, విశ్వనాథ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభ కానున్నసర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

**బహుమతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు,కలెక్టర్ మహేష్ కుమార్**

**పోటీలు విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే బండారు**

**ఆత్రేయపురం డిశంబర్ 21సూర్య న్యూస్ :** జనవరిలో సంక్రాంతి పండుగ ముందుగా లొల్ల లాకుల వద్ద జరుగనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీల బహుమతులను







కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న ఈ పోటీలు విజయ వంతం కావాలంటే అందరి సహకారం అవస రమని అన్నారు.అందరూ కలిసి కట్టుగా పని చేసి మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన మన గోదావరి జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ మహేష్ కుమార్,ఆర్డీఓ శ్రీకర్ తో కలసి సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ప్రోమోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులుముదునూరి వెంకట రాజు ( గబ్బర్ సింగ్ ), కోనసీమ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గెద్దం సుధా, దుగ్గిరాల సుబ్బలక్ష్మి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుబాయ్ లో టిడిపి పొలిటికల్ సెక్రెటరీ %డ% పోలిట్ బ్యూరో మెంబర్

# టిడి జనార్ధన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**చాగల్లు డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** దుబాయి లో టిడిపీ పొలిటికల్ సెక్రటరీ %డ%పొలిట్ బ్యూరో మెంబర్ టిడి జనార్ధన్ మరియు తణుకు ఎమ్మెల్యే ఆరుమెల్లి



రాధాకృష్ణ మూర్తి తో మీటింగ్ అండ్ గ్రేట్ ప్రోగ్రాంలోదుబాయ్ లో ఉన్నటువంటి భారతీయులలో తెలుగు వారు రెండో స్థానంలో ఉండి ఆర్థికంగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడి పెట్టటానికి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి మరియు ఎందరికో ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నటువంటి వాళ్ళను నేను తెలుగు వారందరని ఇక్కడ కలవడం చాలా సంతోషంగా ఉందని తణుకు ఎమ్మెల్యే ఆరుమెల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం ఉదయం దుబాయిలోని బిర్యానీ మోర్ వేదికగా యుఎఇ ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులను మరియు ఐక్య శెట్టిబలిజ సంఘం సభ్యులను అండ్ ఐక్య క్రిస్మస్ సంఘ సభ్యులతో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు అలాగే దుబాయ్ లో మూడు రోజులు కార్యక్రమంలో ఐక్య క్రిస్మస్ సంఘం కార్యక్రమం లో యుఎఈ ఎన్టీఆర్ ఫిలిం వజ్రోత్సవం వేడుకల కోసం యుఎఈ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మూడు రోజుల పాటు కార్యక్రమంలో ఇక్కడున్న తెలుగు వారి యొక్క అవసరాలను తెలుసుకోవడం పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు రాష్ట్రం లో ఎన్ఆర్ ఐల పెట్టుబడులపై కృషిచేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా చాగల్లు కు చెందినటువంటి టిడీపీ యు ఎఇ అధ్యక్షుడు మోత్కూరు విశ్వేశ్వరరావు , డాక్టర్ రవి గుప్తా, కోశాధికారి కోడి రాజా రవి కిరణ్ , పొడిపిరెడ్డి వాసు , డాక్టర్ ముక్కుతులసి కుమార్ ఖాదర్, భాషా సామ్యూల్ రత్నం కుడుపూడి సత్య , కేతాశెట్టి జుత్తుగ శ్రీను , కోడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయండి

**ప్రతి పథకాన్ని గ్రామాలకు చేరువ చేయాలి...దిశ సమావేశాలతో జిల్లా అభివృద్ధికి ప్రణాళిక**

**పార్లమెంటు సభ్యుడిగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత...పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**నెల్లూరు డిసెంబర్ 21 సూర్య న్యూస్** జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేసుకోవడమే ఈ దిశ సమావేశం ముఖ్య ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. జిల్లా అభివృద్ధి ప్రణాళిక, ప్రభుత్వశాఖల మధ్య సమ్వనయంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి ప్రతి మూడు నెలలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం 67 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి పథకం ప్రయోజనాన్ని మన జిల్లా ప్రజలకు అందించడం, జిల్లా అభివృద్ధికి కృషి చేయడం పార్లమెంటు సభ్యుడిగా తన బాధ్యత అని వేమిరెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు ఆయన ప్రధానంగా ఈ కమిటీ సమావేశంపైనే తనతో ప్రస్తావించారని, జిల్లాలో ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు. గుజరాత్ లో కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని తన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని, ఒకసారి ఆ నియోజకవర్గాన్ని సందర్శించి అధ్యయనం చేయాలని ప్రధాని సూచించినట్లు ఎంపీ చెప్పారు. జిల్లాస్థాయి అధికారులందరూ కూడా తమశాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా ప్రజలకు చేరువ చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి పది పార్లమెంటు నియోజకవర్గాలను ఒక సీనియర్ కేంద్ర మంత్రికి కేటాయించినట్లు చెప్పారు.




జిల్లాలోని మారుమూల గ్రామానికి కూడా రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మిస్తున్న అన్ని గృహాలను కూడా పేదలకు ఉపయోగపడేలా త్వరగా నిర్మించాలన్నారు. జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, భేటీ బచావో భేటీ పడావో, పిఎం పోషణ (మిడే డే మీల్స్), జనని సురక్షి యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, కస్తూర్బగాంధీ బాలికల విద్యాలయాలు, సామాజిక పింఛన్లు, ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ మొదల్కైన పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఈ పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆమె సూచించారు. చింతా రెడ్డిపాలెంలో అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి 16 లక్షలు మంజూరు చేసిన ఎంపీ వేమిరెడ్డికి, చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో 40 లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మించిన తిరుపతి ఎంపీ గురుమూర్తికి, చిన్న చెరుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు ప్రహరీ గోడను మంజూరు చేసిన కలెక్టర్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే వీటి ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆమె చెప్పారు. అలాగే చింతా రెడ్డిపాలెం లో అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, దీనివలన సుమారు 20 గ్రామాలకు రాకపోకలు సులభతరమవుతాయని ఆమె ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పేర్కొన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూసార పరీక్షల ఫలితాలను రైతులకు అర్థమయ్యేలా వివరించడం లేదని, పరీక్షలు చేసిన తర్వాత భూమి లోటుపాట్లను రైతుకు వివరించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సత్యవాణి కి సూచించారు. అలాగే అంగన్వాడి సాక్ష్యం పథకం పై ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని, ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాల వివరాలను తెలపాలని ఐసిడిసిఎస్ అధికారికి సూచించారు.కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమా ను అమలు చేయాలని, ఒక హెక్టారుకు రూ 420 ప్రీమియం చెల్లించడం రైతుకు కష్టతరంగా ఉందని, ఈ ప్రీమియంను కూడా కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలు ఎంతో ప్రాముఖ్యత గలవని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం విలువను తెలిసేలా ప్రతి అంగన్వాడి కేంద్రంలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఐ సి డి ఎస్ పి డి కి సూచించారు. జిల్లాను ఒక యూనిట్ గా తీసుకుని వర్షాలకు నీరు చేరుతున్న అంగన్వాడీ కేంద్రాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రావెల్ తో పూడ్పించే కార్యక్రమాన్ని చేపట్టేలా ఆలోచన చేయాలని ఎంపీ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రహరీ గోడ లేని పాఠశాలను గుర్తించి గోడలు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతి గదినే తరగతి గదిగా వినియోగించుకుంటూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపడినన్ని అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.తొలుత వ్యవసాయం, ఐసిడిఎస్, వైద్యం, గృహ నిర్మాణం, సమగ్ర శిక్ష, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ, డ్వామా తదితర శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, డిప్యూటీ డిఎంహెచ్వో ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

### యువత సన్మార్గంలో నడిచేందుకు...

## యేసు క్రీస్తు బోధనలు మార్గదర్శకం

**గోపాలపురం డిసెంబర్ 21 సూర్యన్యూస్:** యువత సన్మార్గంలో నడిచేందుకు ఏసుక్రీస్తు బోధనలు మార్గదర్శకమని నిర్మలగిరి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ జాన్ పీటర్ తెలిపారు.



శనివారంమండలంలోని చిట్యాల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు తెదేపా రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ నూతంగి దొరబాబు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నిర్మలగిరి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్ పీటర్. సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే క్రిస్మస్ బహుమతుల పండుగ అని ఉన్న దానిలో పేదలైన వారికి ఇవ్వడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో ప్రజలకు సామాజిక సేవలు అందించాలని సూచించారు.రెవరెండ్ రాజ్ కుమార్ మెరుపో వాక్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోఫాదర్ పీటర్ పాల్ గ్రామ సర్పంచ్ నూతంగి బేబీ సరోజినీ, పాస్టర్లు విశ్వాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు హత్తి బెలగల్ విద్యార్థులు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల -2 లో జరిగిన జిల్లా స్థాయి




సూపర్ సెవెన్ క్రికెట్ సెలక్షన్స్ పోటీలలో మండలంలోని హత్తి బెలగల్ జడ్పీ స్కూల్ విద్యార్థులు కె .రియాజ్ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ గా ఎస్. నజీర్ ఫాస్ట్ బౌలర్ గా ఎంపికైనట్లు హెచ్ ఎం శివప్రసాద్ శనివారం తెలిపారు ఈనెల కడపలో జరిగే రాష్ట్రస్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటన్నారన్నారు..ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు బృందం బసవరాజు కాసిం వలి నరహరి శంకరయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నబాబు అభినందించారు.

## ముగిసిన సోమశిల ప్రాజెక్టు ఎన్నిక

**అధ్యక్షులుగా వేలూరి కేశవ చౌదరి ఉపాధ్యక్షులుగా పులిగుంట్ల మధుమోహన్ రెడ్డి నియామకం**

**ఉదయగిరి డిసెంబర్ 21 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా వరప్రసాది ని అయిన సోమశిల ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు శనివారం ముగిశాయి. సోమశిల ప్రాజెక్టు అధ్యక్షులుగా వేలూరి



కేశవ చౌదరి ఆత్మకూరు నియోజకవర్గం నుండి ఎన్నిక కాగా ఉదయగిరి నియోజకవర్గం నుండి ఉపాధ్యక్షులుగా పులిగుంట్ల మధు మోహన్ రెడ్డి నియామక౯మయ్యారు. డిస్ట్రిబ్యూటర్ల అందరూ కలిసి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నెల్లూరులోని సోమశిల ప్రాజెక్టు ఎస్సీ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, మాపై గౌరవంతో ఇంతటి సమున్నత స్థానాన్ని కల్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల అభ్యున్నతికి, ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## హెల్మెట్ ధరించండి-సురక్షితంగా ఇంటికి చేరండి

**జగ్గయ్యపేట డిసెంబర్21 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై రాజు తన సిబ్బందితో శనివారం హెల్మెట్ డ్రైవ్



నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు గులాబీ పువ్వులను ఇచ్చి తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. తాము క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలంటే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే తమ కుటుంబాలు వీధిన పడతాయని అందుకే హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనదారుల బకాయి చలానాలను వసూలు చేశారు.

## కోటకాడపల్లి పంచాయతీ లో రెవెన్యూ సదస్సు

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఎమ్ రోష్మాండ్**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 21 సూర్యా న్యూస్** యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ లో శనివారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా స్పెషల్ డ్యాప్యూటీ కలెక్టర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి విన్నపాన్ని పరిశీలించి పరిష్కారిస్తామని తెలిపారు. అంతేకాకుండాతహసీల్దార్ పరమేశ్వరస్వామి మాట్లాడుతూ ప్రజాసమస్య ల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిష్కరించడానికి వీలున్నసమస్యలన్ని పరిష్కరిస్తామని ప్రజలుకు హామీ ఇచ్చారు. మండల తెలుగుయువత అధ్యక్షులు ఆలుగంటి నిరంజన్ మాట్లాడుతూ కోటకాడపల్లి పంచాయతీ లో ఎస్ టి కాలనీ ల్లో ఇంటి స్థలాలుసమస్యలు ఉన్నాయని వెంటనేఎస్టీ ఎస్సి ల కు ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు . తహసీల్దార్ పరమేశ్వరస్వామి సానుకూలంగా స్పందించి .పంచాయతీ లో ఉన్న రెవెన్యూ సమస్య లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. .రెవెన్యూ సధస్సులో 60 వినతు లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం సర్పంచ్ సంపూర్ణమ్మ సిద్దలగండి నీటిసంఘం చైర్మన్ వెంకటరమణ లోమండల ఆర్ ఐ,మండల సర్వేయర్,వి ఆర్ ఓ లు, కోటకాడపల్లి సచివాలయ సిబ్బంది, సెక్రటరీ కృష్ణకాంత్, వి ఆర్ ఓ వెంకటరమణ, సర్వేయర్ షణ్ముఖప్రియ, వి ఆర్ ఏ రుత్విక్, హెల్త్ అసిస్టెంట్ మంజుల, డిజిటల్అసిస్టెంట్ సుప్రియ, మహిళాపోలీస్ మీనా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదాదేవి అమ్మవారి సారె మహోత్సవం

**గుంతకల్లు డిసెంబర్ 21 సూర్య న్యూస్ :** కసాపురం గ్రామం రామాలయం నుండి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నకు సన్నాయి భజనలతో మంగళ వాయిద్యాలతో గోదాదేవి అమ్మవారి చిత్రపటం ఊరేగింపుగా గోదాదేవి అమ్మవారికి తిరునక్షత్రం పురస్కరించుకొనిసారె (చీర)మహోత్సవం శ్రీకృష్ణ స్వామి అయ్యవారు తరఫున పుణ్యవతలు మహిళలు పెద్ద సంఖ్యలో వారి ఇంటి నుండి గోదాదేవి అమ్మవారికి సారె వస్త్రము వడి బియ్యము పసుపు కుంకుమ గాజులతో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో గోదాదేవి అమ్మవారికి వస్త్ర కార్యక్రమం నిర్వహించి ప్రాంగణంలో పల్లకి సేవ నిర్వహించి అనంతరం అర్చకులు చెన్నకేశవ స్వామి పూజలు నిర్వహించి కుంకుమార్చన సేవ చేయడం జరిగినది. అనంతరం చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనటువంటి రోజు ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారికి సారే కుంకుమ గాజులు ఒడిబియ్యం తీసుకురావడం చాలా శుభ పరిణామం ఇలాంటి కార్యక్రమాలు ఆలయంలో ప్రతి దినము బ్రహ్మ ముహూర్తములో పూజలు స్వామి అమ్మవారికి నిర్వహిస్తూ



హోమాలు వ్రతాలు కల్యాణాలు శ్రీ వైష్ణవ సాంప్రదాయంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.ప్రతి ఒక్కరూ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించి మీరు కోరిన కోరికలన్నీ పలుస్తాయని అన్నారు.అనంతరం ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు మాట్లాడుతూ ఎంతో విశేషమైనటువంటి ధనుర్మాసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గోదాదేవి అమ్మవారికి సారె మహోత్సవములో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలుపుతూ 10.01.25 తేదీ ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా అద్భుతంగా అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులతో జరుగుతాయి అని తెలియజేస్తూ ఇంతటి సృష్టి లయకారుడు సర్వంతర్యామి అయినా ఆదిదేవుని దర్శించడంభూలోకంలో వెలిసిన వైకుంఠ నాథుడైన శ్రీ మహావిష్ణువు మహాలక్ష్మిని దర్శించి ధన్యులు కావాలని ఈ ధనుర్మాసం స్వామి అమ్మవారికి ఇష్టమైన మాసం13.01.25 వరకు విశిష్ట పూజలు నిర్వహించబడునుపూజలలో పాల్గొన తలచిన భక్తులు పూజల వివరములకు ఆలయ కాంట్రాక్ట్ నెంబర్ 79952 35239ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన జగనన్న

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరులో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 21 సూర్య న్యూస్:** గత ప్రభుత్వంలో వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేశారని



ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో మాజీ సీఎం జగనన్న జన్మదిన వేడుకలను ఆయన భారీ



ఎత్తున ఏర్పాటు చేశారు.ఈ ఏర్పాట్లలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీ ఎత్తున సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆలూరు లోని స్థానిక చెక్పోస్ట్ వద్ద నుండి బైక్ ర్యాలీగా వచ్చి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా విభాగపు అధ్యక్షురాలు కృష్ణమోహన్, దేవనకొండ జడ్పిటిసి కిట్టు, సీనియర్ నాయకులు చిప్పగిరి మారయ్య,కోనంకి జనార్దన్ నాయుడు, దివ్యాంగుల విభాగపు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు నాయకుల కోలాహలాల మధ్య ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి భారీ కేకును కట్ చేసి , కార్యకర్తలకు నాయకులకు తినిపించారు. బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో వైకాపా నేతృత్వంలో నవరత్నాలతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పథకాలను అమలు చేసిన ఘనత ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి దని అన్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలులో జగన్ చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీనివాసులు, బుసిని వెంకటేష్, శ్రీరాములు ,విక్రాంత్ రెడ్డి, చిన్న ఈరన్న, అరికెర వెంకటేష్ ,వీరేష్, జట్టప్ప గారి వీరేష్ ,రాజశేఖర్, వరుణ్, కొట్టాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గా

## కరటూరి నరసింహారావు

**ఆత్రేయపురం డిశంబర్ 21సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామం కరటూరి



నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన వాడపల్లి దేవస్థానం చైర్మన్ గా చేసి ఆలయ అభివృద్ధికి ఎంతగానో కష్టపడ్డారు. అలాగే మండలంలో ప్రజలకు ఏ సమస్య వంచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించేవారు. అంకంపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా, గోపాలపురం నీటి సంఘం చైర్మన్ గా, ఇప్పుడు కోనసీమ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, ఆత్రేయపురం మండలం నాయకులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.కరటూరి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి పనిచేయడం ఆయన సహకారంతో గ్రామాభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రాజులు నియోజకవర్గ చెందిన గుబ్బల శ్రీనివాస్ తో కలిసి వైస్ చైర్మన్ అయినటువంటి నేను రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

### శ్రీ వివేకానంద హై స్కూల్లో ఘనంగా

## గణిత దినోత్సవ వేడుకలు

**యాడికి డిసెంబర్ 21 సూర్య న్యూస్** మండల లోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని యాడికి మండలం కోనరోడ్ నందు గల శ్రీ వివేకానంద హైస్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.హెడ్ మిస్ట్రెస్ శైలజ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో ఎన్నో గణిత సూత్రాలను కనుగొన్నారన్నారు.1887 లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభ తరమైన పరిష్కారాలను కనుగొన్నారని తెలిపారు. 32 సంవత్సరాల వయస్సులోనే ఆయన మరణించడం దురదష్టకరమన్నారు.



విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు గణిత భావజాలాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రంగారెడ్డి విద్యార్థిని విధ్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి, తండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**ఆలూరు డిసెంబర్ 21 సూర్య న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు క్రైస్తవ సోదరులు జరుపుకున్నారు. ఈ సంబరాలలో విద్యార్థులు ఏసుక్రీస్తు జననంపై ప్రదర్శించిన లఘు నాటిక



చూపరులను ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడిచే శాంతి మార్గంలో సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మహిళలు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

### ఉండేశ్వరం గ్రామంలో 20 లీటర్ల

## నాటు సారా స్వాదీనం : వ్యక్తికి రిమాండ్

**తూర్పుగోదావరి /సీతానగరం డిసెంబర్ 21 సూర్య న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ యామ్. శివప్రసాద్ అలాగే ప్రొహిబిషన్ అండ్ ఎం లావణ్య ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అడ్డాల సతీష్ రైడ్ చేయగా సీతానగరం మండల ఉండేశ్వరం గ్రామంలోనాటు తయారీ స్థావరాలపై దాడులు జరిపిగా 20 లీటర్ల నాటు సారా తో బలిన దుర్గా శ్రీనివాస్ అను వ్యక్తి ని అదుపులోనికి తీసుకుని అతని వద్ద 20 లీటర్ల నాటు సారా స్వదీన పరుచుకుని కేసు నమోదు చేసి తదుపరి కోరుకొండ స్టేషన్ సీఐ కి హాజరు పరచడమైనది.



జిల్లా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపేందుకుప్రత్యేక నిఘా పెట్టామని, నాటు సారా తయారీ స్థావరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకుంమన్నారు. ఫోన్ నెంబర్:-9052642555 నిరంతరం దాడులు నిర్వహిస్తామని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, జానీ, ఏసుప్రభు, దేవి వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు, చెడునడత కల్గిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించండి :జిల్లా ఎస్పీ పి.జగదీష్

**కసాపురం పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 21సూర్య న్యూస్** రౌడీషీటర్లు, చెడునడత కల్గిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారు ఆదేశించారు. కసాపురం పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని



సూచించారు. గౌరవ హైకోర్టు సూచనల నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. మట్కా, పేకాటల కట్టడికి కృషి చేయాలన్నారు. పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారి సాదకబాధకాలపై ఆరా తీశారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టాలి. సమస్యలు సృష్టించే వారి పట్ల నిఘా పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ గారు వార్షిక తనిఖీలలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, కసాపురం ఎస్సై వెంకటస్వామి, మరియు సిబ్బంది ఉన్నారు.